# పెన్ పవర్

10 YEAR ANNIVERSARY 2014 - 2024

## తెలంగాణ రౌండప్

ఆదివారం | 22 సెప్టెంబర్ 2024 | పేజీలు 9


## గోల్కొండలో రికార్డ్ స్థాయిలో వర్షపాతం నమోదు


హైదరాబాద్ పెన్ పవర్:హైదరాబాద్‌లో కుండపోత వర్షం కురిసింది. శనివారం రాత్రి దాదాపు గంటన్నర పాటు ఏకధాటిగా వాన పడింది. వరుణుడి బీబ త్సంతో భాగ్యనగరం జలమైంది. వర్షం దంచికొట్టడంతో నగరం లోని రోడ్లు చెరువులను తలపిం చాయి. లో తట్టు ప్రాంతాలు జలమయం కాగా.. కొన్ని చోట్ల మోకాళ్ల లోతు వరకు నీరు

-2 లో





వారసులు లేని "దివంగత దివ్యాంగుల" 60 గజాల ఇంటిలో పనులు..



శ్రీధర్ రెడ్డి.. కాంగ్రెస్ నాయకుడు.. తహశీల్దార్‌కి ఫిర్యాదు చేసిన వ్యక్తి..

# దివంగత 'దివ్యాంగుల'... ఇంటిస్థలం కబ్జా

### వారసులు లేకపోవడంతో అమ్మేసుకున్న అక్రమార్కులు..

- ప్రభుత్వ భూమిలో పేదలకు కేటాయించిన 60 గజాల స్థలాన్ని రూ.22 లక్షలకు విక్రయం..
- కాంగ్రెస్ నాయకుడు సుభాష్ నగర్ డివిజన్ అధ్యక్షుడు రెవెన్యూ అధికారులకి ఫిర్యాదు..
- రెవెన్యూ అధికారులు స్వాధీన పరచుకుని ప్రజా అవసరాలకు వినియోగించాలని డిమాండ్..
- గతంలో సూరారం రాజీవ్‌గృహకల్ప సముదాయంలోని ఖాళీ స్థలాల ఆక్రమణ..
- తాజాగా దివంగత దివ్యాంగుల ఇళ్ళును కూడా వదలని కేటుగాళ్ళు..

**కుత్బుల్లాపూర్, పెన్ పవర్, సెప్టెంబర్ 21:** కాదేది కబ్జాకు అనర్హం.. బాదే వాడిదే బడితే.. రాజకీయ పార్టీల నాయకుల ముసుగులో ఖాళీ స్థలాలను కాజేస్తున్న కేటుగాళ్ళు.. అసలు అధికార యంత్రాంగం ఉందా..? లేదా..? అనే అనుమానాలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి.. గతంలో కొందరు నాయకుల ఆధ్వర్యంలో వారి అనుచర ఘనాన్ని ముందుంచి..! ఖాళీ స్థలాలతో కోట్ల కుంభకోణానికి తెరలేపిన కబ్జాదారుల సమూహం..! తాజాగా "దివంగత దివ్యాంగుల" స్థలాన్ని కూడా వదలకుండా..! విక్రయించి "తిలాపాపం తలా పిడికెడు" పంచుకున్నారని తహశీల్దార్‌కి ఫిర్యాదు చేసిన ఘటనతో విషయం బట్టబయలు అయింది.. ఆ దివంగత దివ్యాంగులకు వారసులు లేరని భావించిన అక్రమార్కులు 'నకిలీ బంధువును' సృష్టించి సుమారు రూ.22 లక్షలకు అమ్ముకున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు..

సూరారం కాలనీ 60 గజాల ఇళ్ళపై అధికారుల నిర్లక్ష్యం.. అప్పట్లో(1991లో) నిజమైన లబ్ధిదారులకు కేటాయించ లేక పోయారు.. ఇప్పుడు దృష్టికి తీసుకెళ్ళినా పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు.. సూరారం వీకర్‌సెక్షన్ కాలనీ పేరుతో మొదటి దఫాగా 142 గజాల ఇళ్ళను 1984-85 లో హౌసింగ్ బోర్డ్ సంస్థ నిర్మించి..! దివ్యాంగులకు, వికలాంగులకు, భూ యజమానులకు(అసైనీలకు) కంపెనీ కార్మికులకు..! సుమారు 1800 మంది లబ్ధిదారులకు ఇళ్ళను కేటాయించారు..

-2 లో

## ఖమ్మం జిల్లాలో సాగర్ కాల్వకు మరోసారి గండి



హైదరాబాద్ పెన్ పవర్:ఖమ్మం జిల్లాలో సాగర్ కాల్వకు మరోసారి గండి కూసుమంచి మండలం పాలేరు వద్ద ఇటీవల సాగర్ కాల్వకు గండి పడింది..కోట్ల రూపాయలు వెచ్చించి మరమ్మతులుచేశారు. శనివారం ( సెప్టెంబర్ 21) సాయంత్రంలో తిరిగి నీటిని విడుదల చేయడంతో అదే చోట మరోసారి గండి పడింది. దీంతో అప్రమత్తమైన అధికారులు నీ సరఫరాను నిలిపివేశారు. నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడం వ గండి పడిందని రైతులు ఆరోపిస్తున్నారు. కాంట్రాక్టర్, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.
ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఖమ్మం జిల్లా అతలాకుతలం అయిన ఖమ్మం జిల్లా చరిత్రలో కనీ వినీ ఎరుగనీ రీతిలో వరదలు వచ్చా గ్రామాలు, నివాసాలు పెద్ద ఎత్తున కొట్టుకుపోయాయి. వరదల కారణం కాలువల కట్టలకు పలు చోట్లు గండ్లు పడ్డాయి. వందల మీ తెగిపోయాయి.. యుద్ధ ప్రాతిపదికన గండ్లను పూడ్చి వేయాలని సీ ఆదేశించారు. కోట్ల రూపాయలు వెచ్చించి పూడ్చివేత పనులు చేస్తున్నా మండలం పాలేరు వద్ద ఇటీవల సాగర్ కాల్వకు గండి పూడ్చి వేత పనులు పు అధికారులు శనివారం నీటిని వదిలారు.. అయితే మరోసారి సాగర్ కాల్వకు నాణ్యతా లోపం వల్లే మళ్లీ పరిస్థితి మొదటికి వచ్చిందని రైతులు ఆగ్రహ చేస్తున్నారు.


## జమిలి ఎన్నికలతో.. బీజేపీ దేశాన్ని కబళించాలని చూస్తోంది

హైదరాబాద్ పెన్ పవర్:జమిలి ఎన్నికల ముసుగులో దేశాన్ని కబలించాలని బీజేపీ చూస్తోందని.. ఇలాంటి సమయంలో సీతారం ఏచూరి లేకపోవడం దేశానికే తీరని లోటు అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రాల మధ్య ఐక్యత దెబ్బతీసే కుట్ర జమిలి ఎన్నికల రూపంలో ఇప్పుడు

-2 లో



# దివంగత 'దివ్యాంగుల'.. ఇంటిస్థలం కబ్జా..


తేదీ: 21.09.24

శ్రీయుత గౌరవనీయులైన ఎమ్ .ఆర్ .ఓ గారికి,
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం

**విషయం:** బి. ఆర్.ఎస్ నాయకులు స్వాధీనం చేసుకున్న స్థలం కొరకు.

నేను అనగా సోమన్నగారి శ్రీధర్ రెడ్డి సుభాష్ నగర్ 130 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మీతో తెలియజేయునది ఏ మనగా మా యొక్క డివిజన్ లోని సూరారం కాలనీ, 60 గజాల లోని శ్రీ సాయి నగర్ లో శివాలయం ప్రకాన ఇద్దరు దివ్యాంగులు కసిరాం మరియు లక్ష్మి దంపతులు 15 సం|| నివసిస్తున్నారు. గత సంవత్సరం లక్ష్మి గారు అనారోగ్యంతో మరణించినారు. ఈ సంవత్సరం కాశీ రాము గారు కూడా మరణించడం జరిగింది. వీరికి ఎవరు వారసులు లేకపోవడంతో ఇట్టి ప్లాటును ఒక బి. ఆర్.ఎస్ నాయకులు సహకారంతో ఇట్టి ప్లాట్ ను అమ్ముకున్నారు. కావున దీన్ని మీరు స్వాధీనం చేసుకొని గవర్నమెంట్ సంబంధిత అవసరాలకు ఉపయోగించగలరని మా యొక్క మనవి.

కృతజ్ఞతలతో......

Office of the Tahsildar 21 SEP 2024 Quthbullapur Mandal, Medchal Dist.

ఇట్లు

S.S.

మీ సోమన్న గారి శ్రీధర్ రెడ్డి
130 డివిజన్ సుభాష్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు
9391137673

కుత్బుల్లాపూర్ తహశీల్దార్‌కి ఇచ్చిన ఫిర్యాదు కాపీ..

- మొదటి పేజీ తరువాయి

ఆతర్వాత సూరారం 60 గజాల కోసం రెండవ విడత కింద 1991లో సుమారు 3 వేల మంది లబ్ధిదారులను ఎంపిక చేశారు.. దీంతో ఇళ్ళ నిర్మాణాలు ప్రారంభించడానికి, ప్రతి 60 ఇండ్ల నిర్మాణానికి ఒక కమిటీగా ఏర్పడి డిడిల రూపంలో ప్రభుత్వానికి చెల్లించారు.. చివరికి 3 వేల నిర్మాణాలు అసంపూర్తిగా ఉండిపోయాయి.. డిడిలు చెల్లించిన లబ్ధిదారులకు కేటాయింపులో నాటి ప్రభుత్వం పట్టించుకోలేదు.. ఈలోపు కబ్జాదారులు తిష్ట వేసి, ఐదు పదికి అమాయకులకు కట్టబెట్టారు.. అప్పటి నుండి ఇప్పటి వరకు అసలైన లబ్ధిదారులు ఎక్కడ పోయారో కానీ..! కబ్జాదారులే రాజ్యమేలుతున్నారు.. ఈజీ మనీకి అలవాటు పడి మానవత్వాన్ని మంట కలుపుతున్నారు.. చివరికి దివంగత దివ్యాంగులకు ఎవరూ లేరని తెలుసుకుని, సంబంధిత ఇళ్ళను 'నకిలీ' బంధువును సృష్టించి లక్షలకు విక్రయించిన ఉదంతం మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ మండలం సూరారం 60 గాజల్లో చోటు చేసుకుంది..

## దివంగత దివ్యాంగుల ఇళ్ళు కబ్జాపై తహశీల్దార్‌కి ఫిర్యాదు..

మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ మండలం సూరారం కాలనీ 60 గజాల్లోని ఓ ఇళ్ళు కబ్జా విషయంలో మానవత్వాన్ని మరిచి వ్యవహరిస్తున్నారు.. ఈ విషయంపై 130 సుభాష్ నగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు సోమన్నగారి శ్రీదర్ రెడ్డి కుత్బుల్లాపూర్ తహశీల్దార్‌కి సోమవారం ఫిర్యాదు చేశారు.. వివరాల్లోకి వెళ్ళితే.. కుత్బుల్లాపూర్ మండలం సూరారం కాలనీ 60 గజాల సముదాయంలోని శ్రీ సాయి నగర్ శివాలయం సమీపంలో.. ఇద్దరు దివ్యాంగులు కాశీరామ్, లక్ష్మి దంపతులు సుమారు 15 ఏళ్ళుగా నివసిస్తున్నారు.. గత సంవత్సరం భార్య లక్ష్మి అనారోగ్యంతో మరణించారని ఈ సంవత్సరం భర్త కాశీ రామ్ కూడా మరణించారని స్థానికుడు కాంగ్రెస్ నాయకుడు శ్రీదర్ రెడ్డి తెలిపారు.. తహశీల్దార్‌కి ఇచ్చిన ఫిర్యాదులోనూ పేర్కొన్నారు.. తన ఇంటి సమీపంలోనే ఉండే ఈ దివ్యాంగుల దంపతులకు, వారసులు గాని, బంధువులు గాని ఎవరూ లేరని ఆరోపించారు.. ఇదే అదనుగా ఓ బీఆర్ఎస్ నాయకుని సహకారంతో సదరు దివ్యాంగుల ఇంటిని సుమారు రూ.22 లక్షలకు విక్రయించారని తెలిపారు. సంబంధిత ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించి వెంటే స్వాధీన పరచుకుని ప్రజా ప్రయోజనాలకు వినియోగించాలని కోరారు..

## జమిలి ఎన్నికలతో.. బీజేపీ దేశాన్ని కబళించాలని చూస్తోంది

- మొదటి పేజీ తరువాయి

జరుగుతుందని ఆయన చెప్పుకొచ్చారు. యూనియన్ ఆఫ్ స్టేట్స్ స్పిరిట్ ను దెబ్బతీసేందుకే బీజేపీ ఈ ఎన్నికల కుట్ర చేస్తోందన్నారు. జమిలి ఎన్నికలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తామని అన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ఇలాంటి ప్రజాస్వామిక వ్యతిరేక నిర్ణయాలపై పోరాటం చేయడానికి సీతారాం లేకపోవడం బాధకరమని విచారం వ్యక్తం చేశారు. రవీంద్రభారతిలో శనివారం జరిగిన సీతారాం ఏచూరి సంస్మరణ సభకు రేవంత్ రెడ్డి హాజరై మాట్లాడారు. చనిపోయాక కూడా ప్రజలకు ఉపయోగపడ్డ గొప్ప నేత సీతారం ఏచూరి అని కొనియాడారు. దేశంలో ఏచూరి లాంటి వ్యక్తులు చాలా అరుదు అని గుర్తుచేశారు. రైట్ టూ ఇన్ఫర్మేషన్ యాక్ట్ తీసుకురావడంలో ఆయన కృషి గొప్పదని వివరించారు. గతంలో యూపీఏ ప్రభుత్వం ఏర్పాటులో కమ్యూనిస్టుల పాత్ర చాలా కీలకమన్నారు. ఉపాధి హామీ, ఆహార భద్రత పథకాలు కమ్యూనిస్టుల ఆలోచనలతోనే వచ్చాయన్నారు.

## గోల్కొండలో రికార్డ్ స్థాయిలో వర్షపాతం నమోదు

- మొదటి పేజీ తరువాయి

రోడ్లపై నిలిచిపోయింది. ఒక్కసారిగా కురిసిన కుండపోత వర్షంతో నగరంలో ఎక్కడికక్కడ ట్రాఫిక్ స్తంభించిపోయింది. సిటీలోని ప్రధాన కూడళ్లలో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. దీంతో రోడ్లపై కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. భాగ్యనగరాన్ని వర్షం ముంచెత్తడంతో ట్రాఫిక్ పోలీసులు, జీహెచ్ఎంసీ అధికారులు, సిబ్బంది అప్రమత్తమయ్యారు. వెంటనే లో తట్టు ప్రాంతాల్లో జీహెచ్ఎంసీ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. ట్రాఫిక్ పోలీసులు రోడ్లపై వాహనాల రద్దీని క్లియర్ చేస్తున్నారు. ఈ క్రమంలో హైదరాబాద్ తో పాటు రాష్ట్రవ్యాప్తంగా కురిసిన వర్షపాతం వివరాలను అధికారులు వెల్లడించారు. ఏ ఏ ఏరియాల్లో ఎంత వర్షపాతం నమోదు అయ్యిందనే గణాంకాలను విడుదల చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో అత్యధిక వర్షపాతం నమోదైంది. భువనగిరిలో 10.3 సెం.మీ వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. తర్వాత హైదరాబాద్ గోల్కొండలో 9.1 సెం.మీ వర్షపాతం కురిసినట్లు అధికారులు వెల్లడించారు.

# ఫెయిల్యూర్ కప్పిపుచ్చుకునేందుకు హరీశ్ రావు షో: మంత్రి పొన్నం

### కాళేశ్వరం కుంగిపోయి ఒక్క చుక్క కూడా వాడుకోలేని పరిస్థితి
### కేసీఆర్ నిర్వాకంవల్లే ప్రాజెక్ట్‌పనికిరాకుండా పోయింది
### బీఆర్ఎస్ నిర్లక్ష్యాన్ని మేనేజ్ చేసేందుకు ప్రయత్నిస్తున్నరు
### ఫెయిల్యూర్ కప్పిపుచ్చుకునేందుకు షో చేస్తున్నరు
### హరీశ్ హార్డ్ వర్కర్.. మాకు సలహాలు ఇవ్వొచ్చు
### అబద్ధాలతో ప్రజలను మేనేజ్ చేస్తామంటే కుదరదు



హైదరాబాద్ పెన్ పవర్:మల్లన్న సాగర్‌కు వచ్చిన వాటర్ ఎల్లంపల్లి నీళ్లే అని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టంచేశారు. దీనికి మాజీ మంత్రి హరీశ్ రావు సమాధానం చెప్పాలని డిమాండ్‌చేశారు. బీఆర్ఎస్ నిర్లక్ష్యం వల్ల జరిగిన నష్టాన్ని మేనేజ్ చేసేందుకు ఆయన ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ నిర్వాకంవల్లే కాళేశ్వరం ప్రాజెక్ట్‌పనికిరాకుండా పోయిందన్నారు. గాంధీ భవన్‌లో పొన్నం మీడియాతో మాట్లాడుతూ '2009%–%14లో నేను ఎంపీగా ఉన్న సమయంలోనే ఎల్లంపల్లి ప్రాజెక్టు పూర్తయింది. వైఎస్ఆర్ ప్రారంభించిన ప్రాజెక్ట్ ప్రారంభోత్సవానికి వస్తానని నాటి సీఎం కిరణ్ కుమార్ రెడ్డి చెబితే తెలంగాణ వ్యతిరేకివి నువ్వు ఎలా వస్తావ్.. వస్తే హెలికాప్టర్ పేల్చేస్తా అని నేను హెచ్చరించా. ప్రాణహిత ప్రాజెక్ట్ లో ఎల్లంపల్లి, నందిమేడారం, లక్ష్మీ బ్యారేజీ, మిడ్ మానేరు, అనంతగిరి రిజర్వాయర్, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ లు ఉన్నాయి. రీ డిజైన్ చేసిన ఇంజినీర్ కానీ ఇంజినీర్ కేసీఆర్ కట్టుకథలు అల్లారు. మిడ్ మానే రు నుంచి వరంగల్ వరకు రిజర్వాయర్లు నింపింది ఎల్లంపల్లి నుంచే. హరీశ్ రావు హార్డ్ వర్కర్, ఆయనకు కష్టపడేతత్వం ఉంది.

అబద్ధాలతో ప్రజలను మేనేజ్ చేస్తామంటే కుదరదు. రాజకీయం చేయడం మా ప్రాధాన్యత కాదు. రైతులకు నీళ్లు ఇవ్వడమే మాకు ముఖ్యం. హరీశ్ ప్రశ్నలకు ఆయనే సమాధానం చెప్పాలి. ఇరిగేషన్ మాజీ మంత్రిగా హరీశ్.. ప్రభుత్వానికి సూచనలు ఇవ్వొచ్చు. కేసీఆర్ పాలనలోనే కాళేశ్వరం కుంగిపోయి నిష్ప్రయోజనంగా మారింది. ఒక్క చుక్క కూడా వాడుకోలేని పరిస్థితిలో ఉంటే మీ ఫెయిల్యూర్ కప్పిపుచ్చుకునేందుకు మల్లన్న సాగర్ వద్ద షో చేస్తున్నరు' అని మండిపడ్డారు.

# గర్భిణీ మహిళలకు వైద్య సేవలను సమర్థవంతంగా అందించాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి, పెన్‌పవర్ సెప్టెంబర్ 21:** జిల్లాలో ఉన్న ప్రతి గర్భిణి మహిళకు సంపూర్ణమైన వైద్య సేవలను ప్రభుత్వ ఆసుపత్రులలో సమర్థవంతం గా అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో గర్భిణీ మహిళలకు అందే వైద్య సేవల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలోని కొన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో గర్భిణీల నమోదు తక్కువగా ఉందని, వారు పరిశీలించుకు ని ప్రతి గర్భిణీ స్త్రీ 100% రిజిస్టర్ అయ్యేలా చూడాలని, గర్భిణీ స్త్రీలు నమోదు కొరకు ఎల్.ఎం.పి లిస్ట్, నవ దంపతుల లిస్ట్ ప్రిపేర్ చేసి వారిని ట్రాక్ చేయాలని కలెక్టర్ సూచించారు. గర్భిణీ మహిళల జాబితా ప్రతి సూపర్వైజర్ వద్ద ఉండాలని, గర్భిణీ స్త్రీలను సూపర్ వైజర్ మానిటరింగ్ చేయాలని, బర్త్ ప్లాన్ రూపొందించుకొని ప్రభుత్వ ఆసుపత్రులలో డెలివరీ జరిగేలా చర్యలు తీసుకోవాలని, కనీసం 80 శాతం ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రులలో జరగాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో అందుబాటులో ఉన్న 102 వాహనాలను ఉపయోగించు కొని గర్భిణీ స్త్రీలను పరీక్షలకు పంపాలని, ఏ రోజు ఏ గర్భిణి మహిళలను పరీక్షలకు తీసుకు రావాలో జాబితా తయారు చేసుకోవాలని, ఆ జాబితా ప్రకారం గర్భిణీ స్త్రీలకు తగు పరీక్షలు నిర్వహించుటకు మాత శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రం నందు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఎం.ఎల్.హెచ్.పి, హై రిస్క్ గర్భిణి కేసులను నెల ముందుగానే ఫాలో అప్ చేస్తూ అవసరమైన సమయంలో వెంటనే 108 వాహనంలో మాత శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రానికి తరలించేలా చూడాలని కలెక్టర్ పేర్కొన్నారు. పెద్దపల్లిలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీ డెలివరీ అయిన వారికి ప్రత్యేక ఏసీ రూములు రూసుము చెల్లించేవి ఉన్నాయని, అవసరమైన వారు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. విధి నిర్వహణలో సూపర్వైజర్లు సమయపాలన పాటించాలని, ఫీల్డ్ యందు డ్యూటీ సమయం ముగిసే వరకు ఉండాలని, సీనియర్ సూపర్వైజర్లు కూడా మెడికల్ అధికారి సూచనలు పాటించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి ఆరోగ్య కేంద్రం నందు అసంక్రమిత వ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా ప్రణాళిక రూపొందించి అవసరమైన పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ఫీవర్ సర్వేలో ఎక్కువ జ్వరాలు నమోదైన గ్రామాలలో పంచాయతీ కార్యదర్శి సహకారంతో ప్రత్యేక మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని, వైరల్ జ్వరాల నివారణకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్, జిల్లా ఆసుపత్రి సూపరింటెం డెంట్ డాక్టర్ శ్రీధర్, ఎడిపిహెచ్ఓ డాక్టర్ అన్న ప్రసన్న, ప్రోగ్రాం అధికారి డాక్టర్ వాణిశ్రీ, సూపర్వైజర్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కొండ లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకు కృషి చేద్దాం



**పెద్దపల్లి, పెన్‌పవర్ సెప్టెంబర్ 21:** తెలంగాణ ఉద్యమ పితామహుడు కొండ లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్క పద్మశాలి కృషి చేయాలని పెద్దపల్లి జిల్లా పద్మశాలి సేవా సంఘం హడాక్ కమిటీ అధ్యక్షులు వలస నీలయ్య పేర్కొన్నారు. శనివారం పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని పద్మశాలి భవన్ వద్ద లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు కృషిచేసి తన మంత్రి పదవిని సైతం తృణప్రాయంగా వదిలేసి రాష్ట్ర సాధనే లక్ష్యంగా పోరాడిన మహోన్నత వ్యక్తిని అన్నారు. హైదరాబాదులో తన సొంత ఆస్తి జల దృశ్యం తన భవనాన్ని తెలంగాణ కోసం అంకితం ఇచ్చిన మహోన్నత వ్యక్తిని కొనియాడారు. పద్మశా లి కుల అభివృద్ధి కోసం హైదరాబాదులో రాజ్ మహల్ భవనం నిర్మాణం చేపట్టి పద్మశాలీల ఐక్యతే లక్ష్యంగా ముందుకు సాగిన వ్యక్తి మన పద్మశాలి ముద్దుబిడ్డ కావడం గర్వకారణం అన్నారు. రాను న్న రోజుల్లో పద్మశాలీల ఐక్యతకు కృషి చేశారన్నారు. రాజకీయంగా ఆర్థికంగా పద్మశాలీలు అభివృద్ధి పదములో పయనించేలా సహాయ సహకారాలు అందించుకొని ముందుకు సాగుదాం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం జిల్లా అడక్ కమిటీ చైర్మన్ వలస నీలయ్య, తెలంగాణ రాష్ట్ర ప్రాంత ఉపాధ్యక్షులు ఆడెపు సుధాకర్, తెలంగాణ రాష్ట్ర చేనేత వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిపల్లి సదానందం, అడా కమిటీ సభ్యులు డి వి ఎస్ మూర్తి, పెగడ చందు, జిల్లా ఉపాధ్యక్షులు గుండేటి రాజేష్, సుల్తానాబాద్, పెద్దపల్లి మండలాల అధ్యక్షులు చిప్ప భాస్కర్, గుండా మురళి, కామని రాజేశం, కొండి సతీష్ కుమార్, మామిడి కనకరాజు, ఆడెపు శంకరయ్య, కొండ బత్తుల మల్లేశం, ఆడెపు కనకయ్య,. దిడ్డి సత్యనారా యణ, అడిచెర్ల లక్ష్మణ్, దిడ్డి రాజయ్య, బూర్ల ధనుంజయంలతోపాటు పెద్ద సంఖ్యలో పద్మశాలి కుల బాంధవులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రైవేటు ఆసుపత్రి ప్రచారం

**కడప, పెన్‌పవర్ సెప్టెంబర్ 21:** బద్వేలు ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరింటెండెంట్ అత్యుత్సాహం చూపించారు. ప్రైవేటు హాస్పిటల్ ప్రచారానికి ప్రభుత్వ ఆసుపత్రి వేదికగా మారింది. సంజీవిని హాస్పిటల్ చే మెడికల్ క్యాంప్ సూపరింటెండెంట్ ఏర్పాటు చేయించారు. సంజీవిని హాస్పిటల్ పేరుతో ప్రిస్క్రిప్షన్లు ఉ ఫ్లెక్సీ వాడారు. సూపరింటెండెంట్ పేదలను ప్రైవేట్ హాస్పిటల్ కి పంపించేలా వ్యవహరిస్తున్నాడని స్థానికులు ఆరోపించారు. సంజీవిని హాస్పిటల్ స్టాఫ్ మీడియాను చూసి చిన్నగా జారుకున్నారు. మున్సిపల్ కమిషనర్ చెప్పడంతోనే మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశామని ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ వివరణ ఇచ్చారు.

## బీసీ డిక్లరేషన్ అమలు చేయాలి



**పెద్దపల్లి, పెన్‌పవర్ సెప్టెంబర్ 21:** : అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన కామారెడ్డి బీసీ డిక్లరేషన్ తక్షణమే అమలు చేయాలని బీసీ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య ఆదేశాల మేరకు జాతీయ బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నోమూరి శ్రీధర్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కలక్టరేట్ ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా నోమూరి శ్రీధర్ మాట్లాడుతూ తక్షణమే కులగణన చేపట్టి స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీ కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ బిసి విద్యార్థి సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు మల్యాల సంజీవ్ గౌడ్, జాతీయ బీసీ యువజన సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు నొమూరి శ్రీధర్, అలువాల రాజేందర్, రంగు రాజేశం, నారగోని శివకుమార్ గౌడ్, వేల్పుల నాగసూర్య, మేకల సాయి ప్రణయ్, కొక్కుల అభినయ్, దాసరి శ్రీనివాస్, అడ్డగుంట అభిలాష్, తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత ప్రతి పౌరుని బాధ్యత

### మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమా

### స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో విద్యార్థులచే ప్రతిజ్ఞ

**మంథని, పెన్‌పవర్ సెప్టెంబర్ 21:** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే బాధ్యత ప్రతి ఒక్క పౌరునిపై ఉందని మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమాసురేష్ రెడ్డి అన్నారు. శనివారం మంథని పట్టణంలోని కాకతీయ పాఠశాల విద్యార్థులతో మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమాసురేష్ రెడ్డి అధ్యక్షతన మున్సిపల్ సూపరిడెంట్ ఎన్ మనోహర్ స్వచ్ఛత ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ రమాసురేష్ రెడ్డి మాట్లాడుతూ పరిశుద్ధమైన, ఆరోగ్యవంతమైన భారత్ ను ఆవిష్కరించాలన్న మహాత్మా గాంధీ కలను నిజం చేసి చూపించాలని, ప్రజల్లో ప్రతి ఒక్కరూ చెత్తను వీధుల్లో వేయకుండా జాగ్రత్త పడడమే కాకుండా ఇతరులు కూడా చెత్త వేయకుండా చూడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో కౌన్సిలర్లు వికే రవి, గుండా విజయలక్ష్మి పాపారావు, కాకతీయ స్కూల్ ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డి లతో పాటు పాఠశాల సిబ్బంది విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జీహెచ్ఎంసి కార్పొరేటర్ల స్టడీ టూర్



**హైదరాబాద్ పెన్ పవర్:** అస్సాం, షిల్లాంగ్, మేఘాలయా లకు అధికారిక అధ్యయన యాత్రకు జీహెచ్ఎంసి కార్పొరేటర్లు వెళ్లారు. వివిధ పట్టణాల్లో అమలు అవుతున్న అభివృద్ధి పద్ధతులు, పురపాలక సేవలు, మౌలిక సదుపాయాలు మరియు నగర నిర్వహణ విధానాలను అధ్యయనం చేస్తామని కార్పొరేటర్లు అంటున్నారు. జీహెచ్ఎంసి అధికారులతో కలిసి కార్పొరేటర్లు వెళ్లారు. ఇప్పటికే పీకలోత్తు అప్పుల్లో జీహెచ్ఎంసి కురుకుపోయింది. చ ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని స్థితి లో బల్దియా ఖజానా వుంది. ఇలాంటి పరిస్థితి లో స్టడీ టూర్ ఏమిటని కొందరు అధికారులు. కార్పొరేటర్లు ప్రశ్నిస్తున్నారు.

## టీటీడీ లడ్డూ నెయ్యి వివాదం

### మాది నాణ్యత గల నెయ్యే

### ఏఆర్ డెయిరీ వివరణ

**దిండిగల్ పెన్ పవర్:** టీటీడీ నెయ్యి వివాదంపై తమిళనాడుకి చెందిన ఏఆర్ డెయిరీ సంస్థ వివరణ ఇచ్చింది. కల్తీ నెయ్యి సరఫరాపై టీటీడీ వివరణ కోరిందన్నారు. నెయ్యిలో ఎలాంటి కల్తీ జరగలేదని చెప్పామని ఏఆర్ డెయిరీ సంస్థ తెలిపింది. టీటీడీకి అన్ని వివరాలు అందించామంది. టీటీడీకి సరఫరా చేసిన నెయ్యిలో ఎలాంటి కల్తీ లేదని క్లారిటీ ఇచ్చింది. అందుకు సంబంధించిన ఆధారాలు తమ దగ్గర ఉన్నాయని ఏఆర్ డెయిరీ సంస్థ ప్రకటించింది. తమ సంస్థ నెయ్యిని పరీక్షించామని, ఎలాంటి కల్తీ లేదని రిపోర్టు వచ్చిందని వెల్లడించింది..

మరోవైపు, దిండిగల్ లోని ఏఆర్ డైరీలో అధికారులు తనిఖీలు చేశారు. తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి ఆరోపణల నేపథ్యంలో.. శాంపిల్స్ సేకరించారు ఫుడ్సేఫ్టీ అధికారులు. శాంపిల్స్ను సేకరించి ల్యాబ్కు పంపారు అధికారులు. ఏఆర్ డెయిరీ నెయ్యి సరఫరా చేసే ఆలయాల ప్రసాదాలను పరిశీలించారు. పంపిణీ చేసే ప్రసాదాలను కూడా నిలిపివేశారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

**మేడ్చల్ పెన్ పవర్:** రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందిన సంఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం శనివారం ఉదయం ఏడు



గంటలకు మేడ్చల్ పట్టణంలోని బస్ డిపో ముందు మహిళ రోడ్డు దాటుతున్న సమయంలో మేడ్చల్ నుండి ఓ ఆర్ ఆర్ వైపు వెళ్తున్న లారీ మహిళను ఢీ కొట్టింది. దీంతో మహిళా అక్కడికక్కడే మృతి చెందింది. మృతి చెందిన మహిళ .రాగ జ్యోతి(32) పోలీసులు గుర్తించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మేడ్చల్ పోలీసులు తెలిపారు

## కారు బోల్తా..మహిళ మృతి

**రాచకొండ పెన్ పవర్:**అబ్దుల్లాపూర్ మెట్ పోలీసు స్టేషన్ పరిధి లోని పెద్దఅంబర్ పేట్ ఔటర్ రింగురోడ్డు ఎగ్జిట్ నెంబర్ 10 వద్ద కారు డివైడర్ నీ ఢీకొట్టి పల్టీ కొట్టింది. ఘటనలో ఒక మహిళ మృ తి చెందింది. ఇద్దరి పరిస్థితి విషమంగా వుంది. వీళ్లంతా నల్లగొండ నుండి ఇసిఐఎల్ వెళుతుండగా ప్రమాదం జరిగింది...

# సైదాబాద్ లో మంత్రి పొన్నం పర్యటన

**హైదరాబాద్ పెన్ పవర్:** మలక్ పేట నియోజకవర్గంలోని సైదాబాద్ మండలంలోని పిల్లి గుడిసెలు లో ఉన్న డబుల్ బెడ్రూం లను హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ శనివారం పరిశీలించారు.

మంత్రి మాట్లాడుతూ వాటి పరిస్థితి చూసి ఇక్కడ ఉంటున్న వారికి డబుల్ బెడ్రూం లు ఇవ్వడంతో పాటు హైదరాబాద్ లో ఉన్న వారికి డబుల్ బెడ్రూం లు ఇవ్వాలని ఆలోచన ఉంది వాటిని ఎంత వీలైతే అంత భవిష్యత్ లో తీసుకున్న ఇందిరమ్మ ఇల్లతో ముందుకు వెళ్తాం. మూసీ పాత నగరం గా కాకుండా పురోగతి చెందే నగరంగా మూసి రూపుదిద్దుకుంటుంది. మూసి ప్రాంతాన్ని అన్ని రకాలుగా పర్యాటక , పారిశ్రామిక , పర్యావరణ ,నీటి ఇబ్బందులు లేకుండా అందమైన టూరిజం ప్రాంతంగా ఉపాధి అవకాశాలు పెంచే విధంగా గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రణాళికలు తో ముందుకు వెళ్తున్నాం. పునరావాసం కింద నిర్వాసితులకు ఎలాంటి ఇబ్బంది లేదు నష్టం లేకుండా చూస్తున్నాం..

అందరికీ రీహాబిటేషన్ జరుగుతుందని అన్నారు. అందరూ సహకరించాలి.. ఈ ప్రాజెక్ట్ నిర్మాణం ద్వారా నష్టపోతున్నమని భావిస్తున్నారో అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలి. హైదరాబాద్ కొత్త ఇనోవేటెడ్ కార్యక్రమాన్ని తీసుకొని ముందుకు పోతున్నాం. మూసి ప్రక్షాళన ,మూసి పునః నిర్మాణం మూసి భవిష్యత్ ప్రణాళికల తో పోతున్నాం. ఎవరికి అన్యాయం చేయలేని ఆలోచన లేదు..ఎవరికైనా మిస్ అయిన స్థానిక నాయకులతో కలిసి వారికి అండగా ఉంటాం. అన్ని రకాలుగా సహకరిస్తం. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ మూసి ద్వారా ప్రపంచానికి తెలిసే విధంగా ముందుకు పోతున్నం. ఇప్పటికే ఇళ్లలోకి పోయిన వారు చాలా కంఫర్ట్ గా ఉన్నారు. వారికి ఎలాంటి ఇబ్బందులు లేవని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బాలల , రోడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్రెడ్డి రాంరెడ్డి , మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ దానా కిషోర్ ,జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి , ఎంఆర్డిసిఎల్ జాయింట్ డైరెక్టర్ గౌతమి ,ఇతర మూసి డెవలప్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

## యాప్ పేరిట ఘరానా మోసం




**మిర్యాలగూడ పెన్ పవర్:** తక్కువ సమయంలో ఎక్కువ సంపాదించాలన్న ఆశతో ఆర్థిక నేరగాళ్ల వలలో చిక్కి మోసపోతున్నారు. ఆండ్రాయిడ్ ఫోన్ ఉంటే చాలు ఇంట్లో కూర్చుని డబ్బు సంపాదించవచ్చు అన్న ప్రకటనతో కొత్త ఆశలకు రెక్కలు తొడుగుతున్నారు తీరా మోసపోయి తలలు పట్టుకుంటున్నారు

మిర్యాలగూడలో ఓ ఆన్లైన్ యాప్ వలలో చిక్కి సుమారు 400 మంది దురదృష్టాన్ని కొనితెచ్చుకున్నారుజ

మిర్యాలగూడలో ఐఏఎస్ యాప్ ద్వారా వేలు లక్షలు సంపాదించవచ్చని కొందరు కేటుగాళ్లు అమాయకులను బురిడీ కొట్టించారు రీల్స్ కి లైక్ చేస్తే చాలు డబ్బులు మీ వాలెట్లో జమ అవుతాయని ఆశ చూపించారు ముందుగా డిపాజిట్ చేసిన డబ్బును పట్టి టాస్కులు ఇచ్చి వారి వాలెట్లో డబ్బులు జమ అయినట్లు మెసేజ్ పంపిస్తారు పి వన్ కేటగిరీలో 2100 ఐఏఎస్ యాప్ లో డిపాజిట్ చేస్తే రోజుకు ఐదు రియల్స్ పంపి ఒక్కోరీలు కి లైక్ కొట్టడం ద్వారా 15 చొప్పున 75 రూపాయలు వాలెట్లో జమ అయినట్లు చూపుతారు పి టు కేటగిరిలో 5500 డిపాజిట్ చేస్తే రోజుకి 10 రూల్స్ పంపి రీల్ కి 20 రూపాయల చొప్పున 200 వాలెట్లో జమ అయినట్లు చూపుతారు పి3 స్టేజ్లో 18,300 డిపాజిట్ చేస్తే 15 టాస్కులు ఇచ్చి ఒక్కో దానికి 44 రూపాయల చొప్పున 660 రూపాయలు జమ అయినట్లు చూపుతారు ఇలా లక్షల వరకు డిపాజిట్ చేసుకునే అవకాశం కల్పించారు దీంతో ఆశావహులు డిపాజిట్లు చేసి వారు పంపిన రిల్స్ కి లైక్లు కొడుతూ వస్తున్నారు తీరా 10 రోజులుగా యాప్ పనిచేయకపోవడం కార్యాలయానికి తాళం వేయడంతో డిపాజిటర్లు లబోదిబోమంటున్నారు ఇప్పటివరకు సుమారు 400 మంది నుండి 25 లక్షల రూపాయల వరకు వసూలు చేసి ఉడాయించినట్లు తెలుస్తుంది

## అంగన్వాడీల కలెక్టరేట్ ఎదుట ధర్నా

**భద్రాద్రి కొత్తగూడెం పెన్ పవర్:** రాష్ట్ర వ్యాప్తంగా అప్ గ్రేడ్ అయిన అంగన్వాడీ టీచర్లకు నెల నెల చెల్లించాల్సిన పెరిగిన వేతనాలను నెల నెలా కాకుండా ఒక నెల టీచర్ శాలరీ, ఒక నెల హెల్పర్ శాలరి చెల్లించడాన్ని నిరసిస్తూ తెలంగాణా అంగన్వాడీ టీచర్స్ & హెల్పర్స్ సీఐటీయూ ఆధ్వర్యంలో కొత్తగూడెం ఐడిఓసి కార్యాలయం ఎదుట అంగన్వాడీలు ధర్నాకు దిగారు. తమ డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే స్పందించి పరిష్కరించాలని నినాదాలు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... అప్ గ్రేడ్ అయిన అంగన్వాడీ టీచర్ల జీతాలు పెంచి ఎందుకు చెల్లించరని, సాకులు ఎందుకు చెప్తున్నారని ప్రశ్నించారు. ఒక నెల పెంచిన జీతం ఇస్తూ మరొక నెల పాత జీతం చెల్లించడం అన్యాయమని అని అన్నారు. సమస్య పరిష్కారం కొరకు అన్ని స్థాయిల అధికారులను కలిసిన సమస్య పరిష్కారం కాకపోవడంతో ధర్నాకు దిగామని అని అన్నారు. అప్ గ్రేడ్ అయిన అంగన్వాడీ టీచర్లకు తక్షణమే హెల్పర్లను కేటాయించాలని, పని భారం తగ్గించాలని, బిఎల్ఓ ల పేరిట వేధింపులు ఆపాలని అన్నారు. జీతాలు చెల్లించే విషయంలో వస్తున్న సాంకేతిక సమస్యలని తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## ఆరోగ్యశ్రీ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల నిరవధిక సమ్మె

కలెక్టరేట్ ఎదుట నిరసన దీక్షలు

**భద్రాద్రి కొత్తగూడెం పెన్ పవర్:** కొత్తగూడెం కలెక్టరేట్ ఎదుట రాజీవ్ ఆరోగ్యశ్రీ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు నిరసన దీక్షలు చేపట్టారు. డిమాండ్ల పరిష్కారం కొరకు నిరవధిక సమ్మెకు దిగారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... అవుట్సోర్సింగ్ విధాన రద్దు చేసి తమను డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్లుగా గుర్తించి జీవో నెంబర్ 60 ప్రకారం తమకు జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి తమకు హెల్త్ కార్డులు అందించాలని, భీమా సౌకర్యం కల్పించాలని అన్నారు. ట్రస్ట్ ట్రెజరీ ద్వారా తమకు జీతాలు చెల్లించాలని అన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించాలని, లేనిపక్షంలో సమ్మెను ఉధృతం చేస్తామని అని అన్నారు.

# హైడ్రా ఇక కూల్చుడే.... ఇప్పటికే పూర్తయిన మార్కింగ్

**స్టాఫ్‌రిపోర్టర్ పెన్‌పవర్ హైదరాబాద్, సెప్టెంబర్ 21:** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన హైడ్రాకు చట్టబద్ధతపై అనేక సందేహాలు ఉన్నాయి. కోర్టుల్లో పిటిషన్ల కూడా దాఖలయ్యాయి. దీంతో హైడ్రా దూకుడు తగ్గింది. కానీ సీఎం రేవంత్ రెడ్డి మాత్రం సందర్భం వచ్చినప్పుడల్లా హైడ్రా ఏం చేయబోతుందో చెబుతూ వస్తున్నారు. ఈ క్రమంలో హైడ్రాకు ఫుల్ పవర్స్ ఇచ్చేందుకు కేబినెట్లో నిర్ణయం తీసుకున్నారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో బిల్లు పెట్టి ఆమోదించడం ద్వారా పూర్తి స్థాయి చట్టబద్ధ సంస్థగా మారనుంది. హైదరాబాద్‌లో చెరువులు, కాల్వలు, కుంటల ఆక్రమణలను తొలగించటని హైడ్రా ప్రదాన ఉద్దేశం. ప్రభుత్వ భూములను తిరిగి స్వాధీనం చేసుకుని ఆయా శాఖలకు అప్పగించటంతో పాటు మళ్ళీ ఆక్రమణలు జరగకుండా జలవనరులను కాపాడేందుకు ముఖ్యమంత్రి రేంత్ రెడ్డి హైడ్రాను ఏర్పాటు చేశారు. గతంలో ప్రభుత్వ ఉత్తర్వులు జారీచేయటం ద్వారా హైడ్రాను ఏర్పాటు చేశారు. అయితే హైడ్రా ఏర్పాటు చట్టబద్ధంగా లేదు కాబట్టి.. నోటీసులు ఇవ్వడం. కూల్చి వేయడానికి అధికారాలు ఉండవని వాదిస్తూ వస్తున్నారు. కోర్టుల్లో కూడా కేసులు పడటంతో తాత్కలికంగా హైడ్రా దూకుడు తగ్గింది. చట్టబద్ధత కల్పించే దిశగా..



శుక్రవారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో తీర్మానం చేశారు. క్యాబినెట్ తీర్మానం అయినంత మాత్రాన హైడ్రాకు చట్టబద్ధత వచ్చినట్లు కాదని చెప్పుకోవచ్చు. చట్టం చేస్తేనే చట్టబద్ధత ఉన్నట్లు. చట్టబద్ధత ఇవ్వటానికి క్యాబినెట్ నిర్ణయం తీసుకోవాలి. ఇప్పుడు కేబినెట్ నిర్ణయం తీసుకుంది కాబట్టి తదుపరి అసెంబ్లీ సమావేశాల్లో బిల్లు పెట్టి పాస్ చేస్తుంది. ఆ తర్వాత గవర్నర్ గెజిట్ జారీ చేస్తే హైడ్రాక తిరుగు ఉందు. ఒకవేళ సమావేశాల నిర్వహణ ఆలస్యమైతే ఆర్డినెన్స్ జారీ చేసే అవకాశం ఉంది. హైడ్రాకు ప్రభుత్వం చాలా కీలకమైన బాధ్యతలను ఇస్తోంది. మూసీ నది ప్రక్షాళన, చెరువులు, కాల్వలతో పాటు కుంటలను ఆక్రమించిన మరిన్ని నిర్మాణాలను తొలగించాల్సిన మిషన్ హైడ్రాకు ఇస్తోంది. హైడ్రాకు 169 మంది సిబ్బందిని ఇవ్వాలని నిర్ణయించారు. ఇప్పటికే హైడ్రా చెరువులకు సంబంధించి పూర్తి సమాచరాంతో మార్కింగ్ చేసుంది. ప్రభుత్వ భూములు , ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో ఉన్న నిర్మాణాలన్నింటినీ వరుసగా కూల్చిచేయనున్నారు. కూల్చి వేసిన వాటిని తొలగించడానికి ప్రత్యేకంగా టెండర్లు పిలుస్తున్నారు. ప్రత్యేక పోలీస్ స్టేషన్ కూడా ఉంటుంది. అంటే ఇక నోటీసులు.. కేసులు.. కూడా హైడ్రా నమోదు చేయగలదు. అందుకే.. వచ్చే కొద్ది రోజుల్లో హైడ్రా తన మార్క్ ను హైదరాబాద్ చుట్టూ చూపిస్తుందని భావిస్తున్నారు.

# వన్ నేషన్ -వన్ ఎలక్షన్ సాధ్యమేనా

**న్యూస్ డెస్క్ పెన్‌పవర్ న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21:** వన్ నేషన్ వన్ ఎలక్షన్ కోసం మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ నేతృత్వంలోని ప్యానెల్ చేసిన సిఫార్సులకు ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన బుధవారం సమావేశమైన కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. "మన ప్రజాస్వామ్యాన్ని మరింత శక్తివంతంగా మార్చేందుకు ఇది ముఖ్యమైన అడుగు" అని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఈ ప్రయత్నానికి నాయకత్వం వహించినందుకు, విస్తృత శ్రేణి భాగస్వాములను సంప్రదించినందుకు కోవింద్ ను అభినందించారు. లోక్ సభ ఎన్నికల ప్రకటనకు ముందు కోవింద్ నేతృత్వంలోని కమిటీ మార్చిలో నివేదిక సమర్పించింది. ఏకకాల ఎన్నికలు: సిఫార్సులు, పరిశీలనలు 1951 నుంచి 1967 వరకు ఏకకాలంలో ఎన్నికలు జరిగాయి. ఐదేళ్లలో లోక్ సభకు, అన్ని శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలని తన 170వ నివేదిక (1999)లో లా కమిషన్ సూచించింది. పార్లమెంటరీ కమిటీ 79వ నివేదిక (2015) కూడా ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాలని సూచించింది. రామ్ నాథ్ కోవింద్ నేతృత్వంలోని ఉన్నతస్థాయి కమిటీ రాజకీయ పార్టీలు, నిపుణులతో సహా విస్తృత స్థాయి భాగస్వాములతో విస్తృతంగా సంప్రదింపులు జరిపింది. వన్ నేషన్ వన్ ఎలక్షన్ ను కేంద్రం ఎలా అమలు చేస్తుంది?




ఈ వన్ నేషన్ వన్ ఎలక్షన్ ప్రణాళికను రెండు దశల్లో అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. మొదటి దశ: లోక్ సభ, అసెంబ్లీ ఎన్నికలను ఒకేసారి నిర్వహించాలి. రెండో దశ: సార్వత్రిక ఎన్నికలు జరిగిన 100 రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు (పంచాయతీ, మున్సిపాలిటీలు) నిర్వహించాలి. - రాష్ట్ర ఎన్నికల అధికారుల సమన్వయంతో భారత ఎన్నికల సంఘం రూపొందించిన ఓటరు గుర్తింపు కార్డులతో అన్ని ఎన్నికలకు ఉమ్మడి ఓటరు జాబితాను ఉపయోగిస్తారు. - ఇందుకోసం దేశవ్యాప్తంగా సమగ్ర చర్చలను ప్రారంభించాలని కేంద్రం భావిస్తోంది. రెండు దశల గురించి ప్యానెల్ ఏం చెప్పింది?

మొదటి దశలో లోక్ సభకు, రాష్ట్రాల శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలని రామ్ నాథ్ కోవింద్ కమిటీ సిఫార్సు చేసింది. రెండో దశలో మున్సిపాలిటీలు, పంచాయతీల ఎన్నికలను నిర్వహిస్తారు. లోక్ సభ, రాష్ట్ర శాసనసభల ఎన్నికలు జరిగిన వంద రోజుల్లోనే మున్సిపాలిటీ, పంచాయతీ ఎన్నికలు జరిగేలా సభ, రాష్ట్ర శాసనసభలతో సమన్వయం చేస్తారు.

**హంగ్ హౌస్ ఏర్పడితే ఏమవుతుంది?**

హంగ్ ఏర్పడితే, లేదా, అవిశ్వాస తీర్మానం లేదా మరేదైనా కారణంతో ప్రభుత్వం కుప్పకూలితే, కొత్త సభను ఏర్పాటు చేయడానికి కొత్తగా ఎన్నికలు నిర్వహించవచ్చని కమిటీ సిఫార్సు చేసింది. అయితే, కొత్తగా ఏర్పడిన ఆ సభ కాలపరిమితి ఐదేళ్లు ఉండదు. గత సభకు మిగిలిన కాలం మాత్రమే కొత్త సభ ఉంటుంది. ఆ తరువాత మళ్లీ 'వన్ నేషన్ వన్ ఎలక్షన్' లో భాగంగా ఎన్నికలు ఉంటాయి

## దేవరకొండ లిటిల్ ఫ్లవర్ స్కూల్లో దారుణం

**దేవరకొండ పెన్ పవర్:** స్కూల్ ఫీజు చెల్లించలేదని ఇద్దరు చిన్నారులను చైత్ర, జాహ్నవి లను పాఠశాలలోనే బంధించిన యాజమాన్యం నిర్వాకం పై తల్లిదండ్రులు మండిపడ్డారు. ద్యార్థినులు పాఠశాల సమయం మించిపోయినా ఇంటికి రాకపోవడంతో తల్లిదండ్రులు ఆందోళనకు గురైయారు. స్కూల్ లో సిబ్బందికి ఫోన్ చేయగా ఫీజు చెల్లించకపోవడంతో తమ వద్దే ఉంచుకున్నామని సమాధానం వచ్చింది. ఫీజు చెల్లించి తీసుకెళ్లాలని సలహా ఇచ్చారు.షాకైన తల్లిదండ్రులు, స్కూల్ వద్దకు వెళ్లి ప్రశ్నించగా ఫీజు చెల్లిస్తేనే పంపిస్తామనిసిబ్బంది తెగేసి చెప్పారు. తల్లిదండ్రులకు, సిబ్బందికి మధ్య వాగ్వివాదం జరిగింది. స్కూల్ ఎదుట విద్యార్థి సంఘాలు ఆందోళన కు దిగింది.

## గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తి అరెస్టు

**హైదరాబాద్ పెన్ పవర్:** ఖమ్మం ఎక్సైజ్ టూ టౌన్ శాఖ ఆధ్వర్యంలో తనిఖీలు జరిగాయి. ఖమ్మం నగరంలో గంజాయి రవాణా చేస్తున్న నిందితుడి ని అరెస్ట్ చేసారు. నిందితుడు తల్లాడ గ్రామానికి చెందిన తమ్మిషెట్టి ఆనంద్ గా గుర్తించారు. బొక్కల గడ్డ ప్రాంతంలో విద్యార్థులకు విక్రయిస్తుండగా పట్టుబడ్డాడు. కేజీ ఎండు గంజాయి, 1 సెల్ ఫోన్, మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు.



## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

జోలే కట్టి వాగు దాటిస్తున్న కుటుంబ సభ్యులు



**భద్రాద్రి కొత్తగూడెం పెన్ పవర్:** ఆళ్లపల్లి మండలం పురుగుల మందు తాగి వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..ఆళ్లపల్లి మండల పరిధిలోని చంద్రాపురం గ్రామానికి చెందిన చందా సమ్మయ్య(50) కుటుంబ కలహాల నేపథ్యంలో పురుగుల మందు తాగాడు. సమ్మయ్య కొడుకు దుక్కిటెద్దును కోనుక్కోవాలని తండ్రిని డబ్బులు అడిగాడు. దాంతో ఆయన నిరాకరించారు. ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. మనస్థాపానికి గురైన సమ్మయ్య పురుగుల మందు తాగి శుక్రవారం మృతి చెందాడు చంద్రాపురం గ్రామం వద్ద జల్లేరు వాగుపై వంతెన లేకపోవడంతో సమ్మయ్య మృత దేహాన్ని కుటంబ సభ్యులు జోలే కట్టి వాగు దాటించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్సై రతీశ్ తెలిపారు. పోస్టుమార్టం నిమమిత్తం ఇల్లందు తరలించారు.

## పామిడి పోలీస్ స్టేషన్ లో ఎడ్లబండ్లతో నిరసన

**హైదరాబాద్ పెన్ పవర్:** అనంతపురం జిల్లా, గుంతకల్లు నియోజకవర్గం, పామిడి గ్రామం లోని పెన్నానది నుండి ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న 12 ఎద్దులబండ్లను పోలీసులు పట్టుకున్నారు. సీఐ యుగంధర్ ఆధ్వర్యంలో పోలీసులు పెన్నానది నుంచి ఇసుకను తరలిస్తున్న ఆ బండ్లను అదుపులోనికి తీసుకొని పోలీస్ స్టేషన్ తరలించారు. సీజ్ చేసిన వాటిని తహసీల్దార్ కార్యాలయానికి తరలించి, కేసు నమోదు చేశారు. ఒక్కో ఎద్దులబండి యజమానికి రూ.50 వేల సొంత పూచికత్తుతో తహశీల్దార్ ముందు బైండోవర్ చేశారు. ఇది ఇలా ఉంటే ఎద్దులబండ్ల నిర్వాహకులు మాత్రనీ అధికారులపై దుమ్మెత్తి పోశారు. పొట్టకూటికోసం ఎద్దులబండ్లతో పెన్నానది నుంచి ఇసుకను తరలిస్తున్న మాపై బ్రహ్మాస్త్రం ప్రయోగించారు.. మరి టిప్పర్లతో, లారీలతో అక్రమంగా తరలిస్తున్న వారిపై ఎందుకు కేసులు పెట్టరు అని ప్రశ్నించారు. బడా నాయకులు ఇసుక ను అక్రమంగా తరలించి, బెంగళూరు లో అధిక ధరకు అమ్ముకుంటున్నారని.. పోలీసులు వారిని చూసి చూడనట్లు వదిలేస్తున్నారని పట్టుబడ్డ ఎద్దులబండ్ల యజమానులు ఆరోపణలు చేశారు.

## డివైడర్ ను ఢీకొన్న కారు.. ఇద్దరికి తీవ్ర గాయాలు

**ఖమ్మం పెన్ పవర్:** ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం గంగారం గ్రామంలోని సాయి స్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల సమీపంలో ఖమ్మం నుంచి రాజమండ్రి నేషనల్ హైవే పై అర్ధరాత్రి ఒక కారు అతివేగంగా వస్తూ అదుపు తప్పి డివైడర్ ను ఢీ కొట్టి రోడ్డు ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. ఈ రోడ్డు ప్రమాదం జరిగిన సమయంలో ఇద్దరు యువకులు గంజాయి మత్తులో ఉన్నట్లు స్థానికులు ఆరోపణ చేస్తున్నారు. మత్తులో కారును అత్యంత వేగంగా నడపడంతో అదుపుతప్పి నేషనల్ హైవే పై ఉన్న డివైడర్ను ఢీకొనడంతో కారు గాల్లో ఎగిరి 100 మీటర్ల దూరంలో పడింది. రోడ్డు ప్రమాద తీవ్రతకు యువకులకు తీవ్ర గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. ఈ రోడ్డు ప్రమాద దృశ్యాలు సీసీ కెమెరా లో రికార్డు కావడంతో వైరల్ అయ్యాయి.

## విధి నిర్వహణలోనే గుండెపోటులో హెడ్ కానిస్టేబుల్ మృతి

**ఖమ్మం పెన్ పవర్:** ఖమ్మం జిల్లా కొణిజర్ల మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో విధి నిర్వహణలో ఉన్న హెడ్ కానిస్టేబుల్ గుండెపోటుతో మృతి చెందారు. శుక్రవారం రాత్రి విధుల్లో ఉన్న ఈసం లోకేష్ (45)అనే హెడ్ కానిస్టేబుల్ తెల్లవారు జామున ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. వెంటనే సిపిఆర్ చేసి ఆసుపత్రికి తరలించారు. అప్పటికి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఇతను కొత్తగూడెం నివాసి కాగా ఉద్యోగ రీత్యా ఇక్కడ ఉంటున్నారు. భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## పెనమలూరు సెంటర్లో రోడ్డు ప్రమాదం

**హైదరాబాద్ పెన్ పవర్:** పెనమలూరు సెంటర్ లో రెండు స్కూటీ కొన్నాయి. పోరంకి గ్రామానికి చెందిన తల్లి కూతురు ఘటనలో గాయపడ్డారు. పెనమలూరు లోని గ్రీన్ స్కూల్ నుండి ఇంటికి వెళు_న్న క్రమంలో జరిగింది. స్థానికులు బాధితులను ఆసుపత్రికి తరలించారు.

## నారా లోకేష్, పవన్ కళ్యాణ్ కు ఖత్తర్ నుండి మహిళా సెల్ఫీ వీడియో

**హైదరాబాద్ పెన్ పవర్:** మండపేట నియోజకవర్గం రాయవరం గ్రామానికి చెందిన మహిళ ఏజెంట్ చేతిలో మోసపోయానంటూ ఖత్తర్ నుండి సెల్ఫీ వీడియో పంపింది. తనను తన పిల్లల వద్దకు చేర్చుడంటూ నారా లోకేష్, పవన్ కళ్యాణ్ లను వేడుకుంది. తనను చాలా టార్చర్ చేస్తున్నారంటూ కన్నీటి పర్యాంతరం అయింది. గెండెల్లో నొప్పివస్తున్నా తనను కనీసం పట్టించుకోవడం లేదని రోదించింది.

## పిఠాపురం ఎంఈవో సస్పెండ్


**హైదరాబాద్ పెన్ పవర్:** పిఠాపురం ఎం.ఈ.ఓ కే.వి ప్రసాద్ సస్పెండ్ కు గురయ్యారు. ఈ మేరకు విద్యాశాఖ ఆర్.జె.డి నాగమణి ఉత్తర్వులు జారీ చేసారు. వరదలు, భారీ వర్షాలు సమయంలో పాఠశాల లకు సెలవు ప్రకటించాలని జిల్లా కలెక్టర్ ఇచ్చిన ఆదేశాలు అమలు చేయకపోవడం, ఇతర విషయాలలో వచ్చిన ఆరోపణలు పై విచారణ జరిపి డి.ఈ.ఓ ఇచ్చిన నివేదిక ఆధారంగా సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

# అమెరికా చేరుకున్న ప్రధాని



**న్యూస్‌డెస్క్ పెన్‌పవర్ న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21:** మూడు రోజుల పర్యటనలో భాగంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా చేరుకున్నారు. న్యూయార్క్‌లోని క్వాడ్ సమ్మిట్‌లో ప్రధాని పాల్గొననున్నారు. మోదీ పర్యటనను ఎన్నారైలు ఓ పండుగలా భావిస్తున్నారు. హిస్టారికల్ ఈవెంట్స్‌ను గుర్తు చేసుకుంటూ మోదీకి ఘన స్వాగతం పలికేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఎన్నికల మోడ్‌లో ఉన్న అమెరికాలో భారత ప్రధాని నరేంద్ర మోదీ మూడు రోజుల పర్యటన ఆసక్తికరంగా మారింది. అమెరికా ప్రెసిడెంట్ జో బైడెన్‌తో కలిసి డెలావర్‌లో నిర్వహించే నాల్గవ క్వాడ్ సమ్మిట్‌లో పాల్గొంటారు ప్రధాని మోదీ. ఇండో–పసిఫిక్ దేశాల అభివృద్ధి, పరస్పర సహకారం పై సమీక్ష సహా వచ్చే ఏడాది క్వాడ్ సమ్మిట్ అజెండాపై ప్రధానంగా చర్చిస్తారు. నాల్గో క్వాడ్ సమ్మిట్ నిజానికి భారత్‌లో జరగాల్సి ఉంది కానీ అమెరికా విజ్ఞప్తి మేరకు ఐదో క్వాడ్ సమ్మిట్‌కు వచ్చే ఏడాది భారత్ వేదిక కాబోతోంది. ప్రధాని మోదీ అమెరికా పర్యటనతో ఎన్నారైల ఆనందానికి ఆకాశమే హద్దుగా మారింది. 22న న్యూయార్క్‌లో ఎన్నారైలతో సమావేశమవుతారాయన. నసావు వెటరన్స్ మెమోరియల్ కొలీజియంలో ఇప్పటికే అద్భుత ఏర్పాట్లను చేశారు. ప్రధాని మోదీకి ఆత్మీయ స్వాగతం పలికేందకు ఎన్నారైలు భారీ సన్నాహాలు చేస్తున్నారు. తమ మన్ కీ బాత్ షేర్ చేసుకునేందుకు దాదాపు 24 వేల మంది ఈ సమావేశానికి హాజరు కాబోతున్నారు. ఇక 23వ తేదీన న్యూయార్క్ వేదికగా ఐక్య రాజ్య సమతి ఆధ్వర్యంలో నిర్వహించే సమ్మిట్ ఆఫ్ ఫ్యూచర్‌లో ప్రధాని మోదీ ప్రసంగిస్తారు. ఇంట గెలిచి రచ్చ గెలవాలంటారు. హ్యాట్రిక్ విక్టరీతో ఇంట రికార్డు క్రియేట్ చేసిన మోదీ.. అంతకన్నా ముందే అమెరికాలోనూ తన మార్క్ చాటుకున్నారు. అందుకు ఎన్నారైలా ఆవాజే నిదర్శనం. 1997లో అమెరికాలో పర్యటించిన సమయంలో ఆయన బ్యాగ్‌ను ఎవరో కొట్టేశారు. పాస్ పోర్ట్, మనీ అందులోనే ఉండిపోయాయి. అయినా ఆయన ఏమాత్రం కలత చెందలేదు. చాలా నిబ్బరంగా వున్నారని ఆనాటిని ఘటనను గుర్తు చేసుకున్నారు ఎన్నారై హిరుభాయ్ పటేల్. ఇక యంగ్ పార్లమెంటీరియన్‌గా అమెరికా ఆహ్వానం మేరకు అప్పట్లో న్యూజెర్సీలో పర్యటించారు మోదీ. ఆయన ప్రసంగం మరో వివేకానందుడిని తలపించిందన్నారు ఎన్నారై లు జ్యోతింద్ర మెహతా, హష్‌ముఖ్ పటేల్. ఆలోచనలో స్పష్టత.. భావప్రకటన అబ్బురపరిచాయన్నారు. ఇలా ఎన్నారైలే కాదు ఇప్పుడు అగ్రదేశం అగ్రనేతల మన్ కీ దృష్టి మన మోదీజీనే. క్వాడ్ సమ్మిట్‌లో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌తో భేటీ ద్వైపాక్షిక సంబంధంలో కీలకం కాబోతుంది. ఇక మోదీతో భేటీ అవుతానంటూ ఇటీవల కీలక వ్యాఖ్యలు చేశారు మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.

# గులాబీ భవనాల వైపు బుల్డోజర్లు



**స్టాఫ్‌రిపోర్టర్ పెన్‌పవర్ నల్గొండ, సెప్టెంబర్ 21:** నల్లగొండలో అనుమతి లేకుండా నిర్మించిన బీఆర్ఎస్ కార్యాలయాన్ని కూల్చివేయాలనే హైకోర్టు ఆదేశాలతో గులాబీ పార్టీలో అలజడి మొదలైంది. బీఆర్ఎస్ అధికారంలో ఉండగా, హైదరాబాద్‌తో సహా రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన 33 జిల్లాల్లో పార్టీ కార్యాలయాలను నిర్మించాలని భావించింది. ఇప్పటికే చాలా జిల్లాల్లో పార్టీ ఆఫీసులు నిర్మించగా, కొన్ని చోట్ల ఎలాంటి అనుమతులు తీసుకోలేదని ఆరోపణలు ఉన్నాయి. దీంతో అధికార కాంగ్రెస్ ఆయా భవనాలపై ఫోకస్ చేసింది. ముందుగా నల్గొండలో బీఆర్ఎస్ భవన్‌కు అనుమతులు లేవని? ఆ భవనాలను కూల్చేయాలని రెండు నెలల క్రితం రాష్ట్ర రోడ్లు, భవనాల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హుకుం జారీ చేయడంతో తేనె తుట్టె కదిలింది. మంత్రి కోమటిరెడ్డి హెచ్చరికలతో బీఆర్ఎస్ హైకోర్టును ఆశ్రయించగా, అక్కడ ఎదురుదెబ్బ తగిలింది. దీంతో నల్గొండతో సహా మిగిలిన చోట నిర్మించిన బీఆర్ఎస్ భవనాలపైనా బుల్డోజర్ యాక్షన్ ఉంటుందా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఏపీలో వైసీపీ ప్రధాన కార్యాలయానికి అనుమతులు లేవన్న కారణంతో రెండు నెలల క్రితం ఆ భవనాన్ని నేలమట్టం చేసింది ఏపీ ప్రభుత్వం. ఆ క్రమంలోనే ఇక్కడా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాలపై కాంగ్రెస్ పార్టీ ఫోకస్ చేయగా, నల్గొండతోపాటు సూర్యాపేట, భువనగిరి, పెద్దపల్లి, మహబూబాబాద్, భూపాలపల్లి, హన్మకొండ, జనగామల్లో భవనాలకు అనుమతిలేదని అధికారులు గుర్తించారు. దీంతో ఆయా కార్యాలయాలకు అప్పట్లోనే నోటీసులు జారీ చేశారు. ఐతే నల్గొండ భవనం విషయమై బీఆర్ఎస్ హైకోర్టును ఆశ్రయించడంతో మిగిలిన భవనాలపైనా ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఇప్పుడు హైకోర్టు లైన్ క్లియర్ చేయడంతో నల్గొండ బీఆర్ఎస్ కార్యాలయం కూల్చివేతకు ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తోందని చెబుతున్నారు. ఇదే సమయంలో మిగిలిన కార్యాలయాల వైపూ బుల్డోజర్లు వెళ్లనున్నాయా అన్న చర్చ జోరుగా సాగుతోంది. తెలంగాణలోని అన్ని జిల్లాల్లో బీఆర్ఎస్ కార్యాలయాలను నిర్మించాలని భావించిన ఆ పార్టీ హైకమాండ్? 2018లో రెండోసారి అధికారంలోకి వచ్చాక కొత్త జిల్లాల్లో పార్టీ కార్యాలయాలకు స్థలాలను కేటాయించింది. ప్రభుత్వం నిర్ణయించిన ధరకు స్థలాలను కొనుగోలు చేసి ఆఫీసులు నిర్మించింది. ఇప్పటికే చాలా చోట్ల పనులు పూర్తయి కార్యాలయాలు ప్రారంభమయ్యాయి. ఎక్కడో ఒకటో రెండో మాత్రమే నిర్మాణం పూర్తి కాలేదు. ఇప్పుడు అనుమతులు లేవన్న కారణంతో ఆయా కార్యాలయాలను కూల్చివేస్తే బీఆర్ఎస్‌కు రాజకీయంగా దెబ్బేనన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ఇదే సమయంలో బీఆర్ఎస్ కార్యాలయాలను కూల్చివేస్తే ప్రతీకార రాజకీయాలు చేస్తోందని ప్రభుత్వంపై ఆ పార్టీ విమర్శలు గుప్పించే అవకాశాలు ఉన్నాయంటున్నారు. దీంతో ప్రభుత్వం భవనాల కూల్చివేతకే మొగ్గు చూపుతుందా? లేక రాజకీయ విమర్శలకు తావు లేకుండా ఇంకేమైనా చర్యలు తీసుకుంటుందా? అన్న సందేహాలు వ్యక్తవుతున్నాయి. ఇప్పటికే ఒకవైపు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై ఆకర్ష్ వల వేసిన కాంగ్రెస్?. 10 మంది ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చుకుంది. ఇప్పుడు ఏకంగా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాల కూల్చివేత వైపు ఫోకస్ చేస్తుండటంతో రాష్ట్రంలో రాజకీయం వేడెక్కె పరిస్థితి కనిపిస్తోంది. అక్రమ నిర్మాణాలైనా ప్రభుత్వం తలుచుకుంటే క్రమబద్ధీకరించే అవకాశం ఉంటుంది. కానీ, బీఆర్ఎస్ అధిష్టానంపై మానసికంగా పైచేయి సాధించాలనే ఆలోచనతో కార్యాలయాలను కూల్చివేస్తే అది ప్రభుత్వంపై ఎలాంటి ప్రభావం చూపుతుందనే అంశాన్ని పరిశీలిస్తున్నారు. మొత్తానికి కాంగ్రెస్ బుల్డోజర్ ముందుకు కదిలే అంశంలో ఎప్పుడేం జరుగుతుందో అన్న ఉత్కంఠ మాత్రం జోరుగా సాగుతోంది. అనుమతి లేని నిర్మాణాల కూల్చివేత మొదలు పెడితే.. అది బిఆర్ ఎస్ కార్యాలయాలకే పరిమితం చేయడం సాధ్యం కాదు.. అలా ముందుకు వెళ్తే అనేక చోట్లు సామాన్యులు నిర్మించుకున్న భవనాలను కూల్చాల్సిన పరిస్థితి రావచ్చు.. దీంతో ప్రభుత్వం ఇప్పుడేం చేయబోతుందన్నది ఆసక్తిరేపుతోంది.

# సింగరేణి కార్మికులకు భారీ నజరానా

**స్టాఫ్‌రిపోర్టర్ పెన్‌పవర్ హైదరాబాద్, సెప్టెంబర్ 21:** తెలంగాణ ప్రభుత్వం సింగరేణి కార్మికులకు బోనస్ ప్రకటించింది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సింగరేణి కార్మికులకు లాభాల్లో వాటాను దసరా బోనస్ గా ప్రకటించారు. సింగరేణి సంస్థ ఉద్యోగులకు బంపర్ బొనాంజా ప్రకటించింది తెలంగాణ ప్రభుత్వం. దసరా సందర్భంగా గతంలో ఎన్నడూ లేని విధంగా భారీ బోనస్ ప్రకటించింది. 2023-24 ఏడాదిలో సింగరేణికి 4,701 కోట్లు లాభం వచ్చింది. ఇందులో సింగరేణి కార్మికులకు 796 కోట్ల రూపాయలు బోనస్‌గా ప్రకటిస్తున్నట్టు చెప్పారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. సగటున ఒక్కో కార్మికుడికి 1.90లక్షలు బోనస్.. అలాగే కాంట్రాక్ట్ కార్మికులకు 5వేల రూపాయల చొప్పున ఇస్తున్నట్లు చెప్పారు భట్టి. సింగరేణి చరిత్రలో తొలిసారిగా కాంట్రాక్ట్ ఉద్యోగులకూ బోనస్ ఇస్తున్నామన్నారు.అనంతరం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం సింగరేణి కార్మికులకు శుభవార్త అందించింది. రూ.4,701 కోట్ల రూపాయల ప్రాఫర్టీ ట్యాక్స్ లో రూ.796 కోట్లను సింగరేణి కార్మికులకు పంచుతున్నాం. ఒక్కొక్క సింగరేణి కార్మికుడికి 1 లక్షా 90వేలు బోనస్ ఇస్తున్నాం. కాంట్రాక్టు కార్మికులకు ఒక్కొక్కరికి రూ.5 వేలు ఇస్తాం. కాంట్రాక్టు కార్మికులకు బోనస్ ఇవ్వడం ఇదే మొదటి సారి. గత ఏడాది కంటే 20 వేలు అధికంగా బోనస్ ఇచ్చాం. సింగరేణి లాభాల్లో 33 శాతం వాటాను కార్మికులకు బోనస్ గా అందిస్తున్నాం. తెలంగాణ రాష్ట్ర సాధనలో సింగరేణి కార్మికులు సైతం తమ వంతు పాత్ర పోషించారు' అని వ్యాఖ్యానించారు.సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని పతాక స్థాయికి తీసుకెళ్లడంలో సింగరేణి కార్మికులు కీలక పాత్ర పోషించారు.



సింగరేణి కార్మికులకు బోనస్ ఇవ్వాలనే ప్రతిపాదన వచ్చింది. దాంతో సింగరేణి కార్మికులకు దసరా బోనస్ ప్రకటిస్తున్నాం. దసరా కంటే ముందుగానే సింగరేణిలో లాభాల వాటా పంచడం ద్వారా కార్మికుల కుటుంబాల్లో ఆనందాన్ని చూడాలనుకున్నాం. సింగరేణి సంస్థ రాష్ట్రంలోని విద్యుదుత్పత్తి కేంద్రాలతో పాటు ఇతర సంస్థలకు, ఇతర రాష్ట్రాలకు బొగ్గు ఎగుమతి చేస్తోంది. సింగరేణి కార్మికులు 2023-24 సంవత్సరంలో సంస్థకు మొత్తంగా రూ.4,701 కోట్ల ఆదాయం చేకూర్చారు. ఇందులో సంస్థ విస్తరణ, పెట్టుబడులకు రూ.2,289 కోట్లు కేటాయించారు. మిగిలిన మొత్తం రూ.2,412 కోట్లు కాగా, ఇందులో నుంచి మూడో వంతు రూ.796 కోట్లను కార్మికులకు దసరా బోనస్‌గా తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. సింగరేణిలో 41,387 మంది శాశ్వత కార్మికులు, ఉద్యోగులు ఉన్నారు. గతేడాది సింగరేణి కార్మిలకు అందిన బోనస్ రూ.1.70 లక్షలు కాగా, ఈ ఏడాది ఒకొక్కరికి బోనస్ కింద రూ.1.90 లక్షలు అందించాలని నిర్ణయించినట్లు చెప్పారు.సింగరేణి సంస్థ ఆర్జించిన లాభాలను పెట్టుబడులు పెట్టాలని నిర్ణయించారు. రామగుండంలో 500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ ప్లాంట్ నిర్మాణం, సోలార్ విద్యుదుత్పత్తి కేంద్రాన్ని 1000 మెగావాట్లకు విస్తరించడం, రామగుండంలో టీఎస్ జెన్‌కో ఆధ్వర్యంలో మరో 1ఔ800 మెగావాట్ల థర్మల్ విద్యుదుత్పత్తి కేంద్రం, జైపూర్‌లోని ప్రస్తుత థర్మల్ విద్యుదుత్పత్తి కేంద్రంలో మరో 1ఔ800 మెగావాట్ల సామర్థ్యంతో మరో కేంద్రం, ఒడిశాలోని నైనీ బ్లాక్‌పైన (పిట్‌హెడ్) 2,400 మెగావాట్ల సామర్థ్యం కలిగిన థర్మల్ విద్యుదుత్పత్తి కేంద్రం ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు భట్టి విక్రమార్క తెలిపారు. సంస్థ పరిధిలోని వీకే ఓపెన్ కాస్ట్, గోలేటీ, నైనీ ఓసీలను ప్రారంభిస్తామని, సింగరేణి కార్మికులు, ఉద్యోగుల పిల్లల కోసం నూతన రెసిడెన్షియల్ పాఠశాలలు, ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, ఏరియా ఆసుపత్రుల ఆధునికీకరణతో పాటు హైదరాబాద్‌లో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని ఉప ముఖ్యమంత్రి వెల్లడించారు. మని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు.వరద బాధితులను ఆదుకునేందుకు సింగరేణి ఉద్యోగులు పెద్ద మనసుతో ముందుకొచ్చారు. సింగరేణి కార్మికులు తమ ఒకరోజు వేతనం రూ.10.25 కోట్లను తెలంగాణ సీఎ సహాయనిధికి విరాళంగా ఇచ్చారు. హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డికి చెక్కును డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు కూనంనేని సాంబశివరావు, సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షుడు సీతారామయ్య, ఐఎన్‌టీయూసీ జనరల్ సెక్రటరీ జనక్ ప్రసాద్, సింగరేణి సీఎండీ బలరాం, రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్‌లు సెప్టెంబర్ 19న కలిసి అందజేశారు. దాంతోపాటు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సైతం రూ.2.50 లక్షలను వరద బాధితుల కోసం విరాళం అందించారని తెలిసిందే.

# మౌనంగానే వ్యూహ రచన చేస్తున్న కేసీఆర్

**స్టాఫ్‌రిపోర్టర్ పెన్‌పవర్ హైదరాబాద్, సెప్టెంబర్ 21:** అసెంబ్లీ ఎన్నికల ఓటమి తర్వాత.. తుంటి ఎముకకు గాయం కావడం ఆయణ్ని మరింత నీరసించేలా చేసింది. ఎంపీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నా? ఇటీవల అసెంబ్లీ బడ్జెట్ సెషన్‌కు తొలిరోజు హాజరైనా? ఆయన మునుపటిలా యాక్టివ్‌గా లేరు. తన వ్యవసాయ క్షేత్రంలోనే సేద తీరుతున్న కేసీఆర్, అడపాదడపా పార్టీ నేతలను కలుస్తున్నారు. కానీ, రాజకీయంగా ఆయన బయటకు వచ్చి చాలా రోజులైంది. ఇప్పుడిదే అంశం.. గులాబీ శ్రేణులను, తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ఆయన అభిమానులు నిరుత్సాహపరుస్తోంది.ఇన్నాళ్లూ ఎలా ఉన్నా? ఇప్పుడు తెలంగాణ రాజకీయం మరోసారి రగులుతోంది. అధికారపక్షంతో నువ్వా? నేనా? అన్నట్టుగా తలపడుతోంది ప్రతిపక్ష బీఆర్ఎస్. ఎమ్మెల్యేల ఫిరాయింపుల నుంచి, పీఏసీ ఛైర్మన్ పదవి వివాదాస్పదం అవడం దాకా?. రుణమాఫీ నుంచి సెక్రటేరియట్ ముందు రాజీవ్ విగ్రహ ఏర్పాటు దాకా? కాంగ్రెస్‌ను కడిగిపారేసే ప్రయత్నం చేస్తున్నారు బీఆర్ఎస్ నేతలు. కౌశిక్‌రెడ్డి ఇంటిపై దాడి ఎపిసోడ్‌తో.. వ్యవహారం మరింత పీక్స్‌కు చేరింది. అంశం ఏదైనా రాష్ట్ర ప్రభుత్వాన్ని అడుగడుగునా ఇరకాటంలో పెట్టేందుకు? ప్రజల ముందు దోషిగా



నిలబెట్టేందుకు.. ప్రయత్నం చేస్తున్నారు హరీష్‌రావు, కేటీఆర్. వరుస ఆందోళనలతో కాంగ్రెస్‌కు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారు.పెద్దసార్ స్పందించడం లేదేంటన్నదే అందరినీ తొలిచి వేస్తున్న ప్రశ్న. 14ఏళ్లు ఉద్యమాన్ని నడిపిన నాయకుడు.. 10ఏళ్లు రాష్ట్రాన్ని ఏలిన నాయకుడు.. ఇప్పుడిలా మౌనవ్రతంలోకి వెళ్లడం పార్టీవర్గాలనే కాదు, సామాన్య ప్రజలను కూడా ఆశ్చర్యపరుస్తోంది. అంశమేదైనా కేసీఆర్ అంటేనే ఫైర్? అన్నట్టుగా ఉంటుంది ఆయన వ్యవహార శైలి. కానీ, ఇప్పుడిలా కామ్‌గా ఉండిపోవడం ఆయన అభిమానులకు అస్సలు నచ్చట్లేదు. అధికారం ఉంటేనే వస్తారా? లేదంటే జనాలు అక్కర్లేదా? అనే వారూ ఉన్నారు.పిచ్చుక మీద బ్రహ్మాస్త్రంలా సీఎం రేవంత్‌రెడ్డి సహా కాంగ్రెస్‌నేతలకు తాను సమాధానం చెప్పాల్సిన అవసరం లేదనుకుంటున్న కేసీఆర్? ఆ బాధ్యతను కేటీఆర్, హరీశ్‌లకు అప్పగించారట. అందుకే, సీఎం రేవంత్ విమర్శలు, ఆరోపణలు చేయడమే గాని, కేసీఆర్ నుంచి ఇప్పటివరకూ ఒక్క కౌంటర్ కూడా రాలేదు. ఇక, పార్టీని గాడిన పెట్టే బాధ్యతను కూడా హరీష్, కేటీఆర్‌లకే వదిలేసిన కేసీఆర్? వారి సత్తాకు పరీక్ష పెడుతున్నారనే చర్చ కూడా జరుగుతోంది. అందుకే, ఎవరికివారు పోటాపోటీగా ప్రభుత్వాన్ని ఇరుకున పెడుతూ ముందుకెళ్తున్న బావబామ్మర్దులు కేసీఆర్ టాస్క్‌ను పూర్తిచేసే పనిలోనే ఉన్నారట.అసలు, ప్రస్తుతం కాంగ్రెస్‌పై బీఆర్ఎస్ చేస్తున్న పోరాటం కూడా? కేసీఆర్ దిశానిర్దేశంలోనే జరుగుతోందిట. అధినేత ఎలా చెబితే అలా ముందుకెళ్తూ? రాజకీయాల్ని వేడెక్కిస్తున్నారట బీఆర్ఎస్ నేతలు. ఈ లెక్కన లోపల ఉంటూనే ఇంత రచ్చ చేస్తున్న కేసీఆర్.. ఒకవేళ నిజంగానే బయటకు వస్తే.. కాంగ్రెస్ వాళ్లు తట్టుకుంటారా? అనే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నాయి గులాబీశ్రేణులు. అంతేకాదు, అధినేత మౌనం వెనక పెద్ద వ్యూహం లేకపోలేదని కూడా అంచనా వేసుకుంటున్నాయి. కచ్చితంగా భారీ పొలిటికల్ స్కెచ్‌తోనే.. ఆయన సైలెన్స్ మెయింటెన్ చేస్తున్నారనీ.. దాంతో భారీ విస్ఫోటనం తప్పకపోవచ్చనే ధీమానూ వ్యక్తం చేస్తు?న్నాయి.

## ప్రజలకు భారం కానున్న కరెంట్

**స్టాఫ్‌రిపోర్టర్ పెన్‌పవర్ హైదరాబాద్, సెప్టెంబర్ 21:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో అనేక ఉచిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే ఫ్రీ బస్సు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500లకే సిలిండర్ అమలు చేస్తోంది. రుణ మాఫీ చేసింది. దసరాకు రైతుభరోసా ఇచ్చే ఆలోచనలో ఉంది. అయితే తొలిసారి ప్రజలకు షాక్ ఇచ్చే అవకాశం కనిపిస్తోంది. విద్యుత్ చార్జీలు పెంచే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.తెలంగాణలో విద్యుత్ చార్జీలు పెరుగుతాయా అంటే అవుననే అంటున్నాయి విద్యుత్ పంపిణీ సంస్థలు. తమకు ఇప్పటికే భారీగా లోటు ఉందని, ఈ నేపథ్యంలో చార్జీలు పెంచక తప్పదని పేర్కొంటున్నాయి. ఈ క్రమంలో 1,200 కోట్లు పూడ్చుకోవడానికి చార్జీలు పెంచాలని ప్రభుత్వానికి ప్రతిపాదించాయి. గృహ విద్యుత్ 300 యూనిట్లు దాటితే స్థిర చార్జీ కిలోవాట్‌కు రూ.40 పెంచాలని కోరాయి. 2024?25 సంవత్సరానికి సంబంధించిన వార్షిక ఆదాయ అవసరాల నివేదికను విద్యుత్ నియంత్రణ మండలికి సమర్పించాయి. మొత్త మూడు కేటగిరీల్లో విద్యుత్ చార్జీలను సవరించాలని ప్రతిపాదించాయి.తెలంగాణలో ఉత్తర, దక్షిణ డిస్కంలు ఈ ఏడాది తమ ఆదాయ, వ్యయాల మధ్య ఉన్న లోటును వెల్లడించాయి. రెండు డిస్కంలకు కలిపి రూ.14,222 కోట్ల లోటు ఉందని అంచనా వేశాయి. ఈ మొత్తం లోటులో రూ.13,022 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం వార్షిక బడ్జెట్‌లో సమకూర్చాలని కోరాయి. అవి పోగా మిగిలిన రూ.1,200 కోట్లుచార్జీల పెంపుద్వారా పూడ్చుకోవాలని ప్రతిపాదించాయి. అయితే భారం పేద, మధ్య తరగి గృహ వినియోగదారులపై పడే అవకాశం లేనట్లు తెలుస్తోంది. ప్రస్తుతం గృహ విద్యుత్ వినియోగం 300 యూనిట్లు దాటితే.. కిలోవాట్‌కు స్థిర చార్జీ రూ.10 వసూలు చేస్తున్నారు. అయితే ఆ మొత్తాన్ని మరో రూ.40 పెంచి రూ.50 వసూలుకు అనుమతి ఇవ్వాలని డిస్కంలు ప్రతిపాదించాయి.ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం 200 యూనిట్ల విద్యుత్‌ను అర్హులకు ఉచితంగా ఇస్తోంది. ఇక 299 యూనిట్ల విద్యుత్ వాడే మధ్య తరగతి వారికి కూడా ఎలాంటి ఇబ్బంది కలుగకుండా 300 యూనిట్లు దాటినవారిపైనే భారం వేయాలని డిస్కంలు ప్రతిపాదించాయి. రాష్ట్రవ్యాప్తంగా 1.30 కోట్ల విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. వీటిలో 300 యూనిట్లకుపైగా విద్యుత్ వినియోగించే గృహ వినియోగదారులు కేవలం 20 శాతమే. వారిపై మాత్రమే భారం పడే అవకాశం ఉందని తెలుస్తోంది. మిగతా 80 శాతం వినియోగదారులపై ఎలాంటి భారం ఉండదని డిస్కంలు చెబుతున్నాయి. డిస్కంల ప్రతిపాదనపై రాష్ట్రంలో కనీసం మూడుచోట్ల బహిరంగ చర్చ చేయాల్సి ఉంటుంది. ఈ సందర్భంగా అభిప్రాయ సేకరణ చేసిన తర్వాతనే చార్జీల పెంపుపై నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. ఆ తర్వాత చార్జీల సవరణ అమలులోకి వస్తుంది. ఈ మొత్త ప్రక్రియ పూర్తి చేయడానికి కనీసం మూడు నెలలు పట్టే అవకాశం ఉంది.

## తిరుమల లడ్డూ నాణ్యత లోపం పై ఆందోళన

తిరుమల వెంకటేశ్వర స్వామి దేవాలయం లడ్డూ నాణ్యత లోపం పై నందిగామ లో తెలుగుదేశం నాయకులు ఆందోళన నిర్వహించారు. తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి, కలిపి అపవిత్రం చేసి మాజీ సీఎం జగన్మోహన్రెడ్డి హిందువుల మనో భావాలను దెబ్బతీశారని తెలుగు దేశం కార్యాలయం వద్ద మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. జగన్కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. భక్తులు ఎంతో పవిత్రంగా భావించే తిరుమల లడ్డూ తయారీలో జంతు కొవ్వుతో కూడిన నెయ్యివాడడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వైకాపా నాయకులు కమిషన్లకు కక్కుర్తి పడి లడ్డూ నాణ్యత లేకుండా తయారు చేయించినట్లు ఆరోపించారు. పూర్తిస్థాయిలో విచారణ చేసి బాధ్యుల పై చర్యలు తీసుకోవాలని కోరారు.

## కాళ్ల బేరానికి వచ్చిన గులాబీ దళం

## ప్రజా అవసరాలకు వినియోగించాలని వినతి

**స్టాఫ్‌రిపోర్టర్ పెన్‌పవర్ నల్గొండ, సెప్టెంబర్ 21:** కోర్ట్ తీర్పును గౌరవిస్తాం. సుప్రీంకోర్టు లో అప్పీల్ చేస్తాం. అప్పటి వరకు బీఆర్ఎస్ ఆఫీసు కూల్చొద్దు. నల్గొండ లోని ఏ పార్టీ కార్యాలయానికి అనుమతులు లేవు. ఈ విషయంలో అన్ని పార్టీలు కలిసి రావాలి.. మంత్రి కోమటిరెడ్డి మాటలకు, అధికారులు మోసపోవద్దు. ప్రజా అవసరాల కోసం బీఆర్ఎస్ ఆఫీసు ను ఉపయోగించండి..” అని నల్గొండ బీఆర్ఎస్ నేతలు పేర్కొన్నారు.ఎలాంటి అనుమతులు లేకుండా నల్గొండ జిల్లా కేంద్రం లో నిర్మించిన బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని కూల్చాలని 15 రోజుల గడువు ఇస్తూ హై కోర్టు బుధవారం తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే.నిబంధనల మేరకు నాటి మంత్రివర్గ ఆమోదంతో.. ఆగ్రో సంస్థకు చెందిన, ఎకరం భూమిని ప్రభుత్వ నిబంధనల మేరకు డబ్బులు చెల్లించి, తీసుకొని పార్టీ కార్యాలయాన్ని నిర్మించినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కార్యాలయంలో గత మూడు సంవత్సరాలుగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అయితే జిల్లాకు చెందినమంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి..బీఆర్ఎస్ పై కక్షపూని అనేక సమావేశాలలో, పార్టీ కార్యాలయాన్ని కూలగొట్టాలని.. అధికారులను ఆదేశించారన్నదే వీరి అభియోగం. నాటి మున్సిపల్ కమిషనర్ కు నిర్మాణ అనుమతి కోరుతూ దాఖలు చేసినా ఏ పార్టీ కార్యాలయానికి అనుమతులు లేవంటూ తాత్సారం చేశారని గుర్తు చేస్తున్నారు. మున్సిపాలిటీ నుంచి తమకు నోటీసులు ఇచ్చినప్పుడు.. తాము ఫైన్ తో డబ్బులు చెల్లిస్తామని నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని కోరినా .. మంత్రి ఆదేశంతో తిరస్కరించారన్నారని మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి వివరించారు.గత్యంతరం లేకనే బీఆర్ఎస్ హైకోర్టును ఆశ్రయించంగా, . కోర్టు తీర్పు బీఆర్ఎస్ కు ప్రతికూలంగా వచ్చింది. ‘ కోర్టు తీర్పును ఆసరా చేసుకున్న కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు.. జడ్జిమెంట్ కాపీ రాకముందే.. జెసిబి లు బుల్డోజర్లతో.. కార్యాలయాన్ని కులగొట్టాలని చూస్తున్నారు..’ అని జిల్లాపరిషత్ మాజీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి అభిప్రాయపడ్డారు. జడ్జిమెంట్ కాపీ అందిన వెంటనే కోర్టులో అప్పీల్ చేస్తామని, అప్పటివరకు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని కూల్చవద్దని పార్టీ నేతలు పేర్కొంటున్నారు.ఏ పార్టీ ఆఫీసుకు అనుమతుల్లేవా.? : జిల్లాలో ఏ పార్టీ కార్యాలయానికి అనుమతులు లేవని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. అన్ని పార్టీల కార్యాలయాలకు కూడా ఇలాంటి నిబంధనలు వర్తింప చేస్తారా అన్న ప్రశ్నలు కూడా ఆ వర్గాల నుంచి వస్తున్నాయి. దశాబ్దాల కిందటే జిల్లా కేంద్రం లో సీపీఐ, సీపీఎం, టీడీపీ, బీజేపీ లకు విలువైన ప్రాంతాల్లో ఆఫీసులు ఉన్నాయి. కాంగ్రెస్ కార్యాలయం కూడా నిర్మాణంలో ఉంది. బీఆర్ఎస్ ఆఫీసు వ్యవహారం తో ఇపుడు అన్ని ఆఫీసుల విషయం చర్చకు వస్తోంది.

## కోకాపేట్ లో అక్రమ నిర్మాణాల పై కొరడా

**హైదరాబాద్, పెన్‌పవర్ సెప్టెంబర్ 21:** కోకాపేట్ లోని అక్రమ నిర్మాణాలపై అధికారులు చర్యలు తీసుకున్నారు. సర్వే నెంబర్ 147 లో అక్రమ నిర్మాణాలు వెలసినట్లు గుర్తించారు. కబ్జా అయిన ప్రభుత్వ భూమిలోని అక్రమ నిర్మాణాలను జేసీబీల సహాయం తో కూల్చివేసారు. చ భారీ బందోబస్తు నడుమ కూల్చివేతల పర్వం కొనసాగింది.

## కమాన్ పూర్ లో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి

**హైదరాబాద్ పెన్ పవర్:**కమాన్ పూర్ మండల కేంద్రంలో పద్మశాలి సేవా సమితి మంథని నియోజకవర్గ కన్వీనర్ తాటికొండ శంకర్ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతి కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన పోరాటాలు సేవలు ఈ కార్యక్రమంలో పాల్గొన్న అన్ని పార్టీ నా నాయకులు అన్ని కుల సంఘ నాయకులు కొండా లక్ష్మణ్ బాబుజీ చేసిన సేవలు కొనియాడినారు ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి శంకర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీ మల్లు బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మచ్చగిరి రామ్ టిఆర్ఎస్ సీనియర్ నాయకులు బొమ్మగాని అనిల్ నీలం శ్రీనివాస్ బీసీ సంఘం మండల ఉపాధ్యక్షుడు తోట రాజ్ కుమార్ కాంగ్రెస్ సీనియర్ నాయకులకు కుక్క రవీందర్ చత్రపతి శివాజీ వ్యవస్థాప ఎలా బోయిన రామ్మూర్తి అధ్యక్షులు జంగపల్లి శ్రీనివాస్ ఆటో యూనియన్ అధ్యక్షులు మొట్ట నరసయ్య మాజీ వార్డు సభ్యులు దాసరి రామచంద్రం కందులనరసయ్య సాగర్ల పవన్ తదితరులు పాల్గొన్నారు.

# సొంతపార్టీలోనే తెలంగాణ సెంటిమెంట్

**స్టాఫ్‌రిపోర్టర్ పెన్‌పవర్ హైదరాబాద్, సెప్టెంబర్ 21:** తెలంగాణ సచివాలయం ముందు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేసింది రేవంత్ రెడ్డి సర్కార్. ఈ నెల 16న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రాజీవ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జి దీపాదాస్ మున్షీ, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మినహా ఇంకెవరు హాజరుకాలేదు. అయితే వారు రాకపోవడం వెనుక ఉన్న కారణాలని స్వయంగా సీయం రేవంత్ రెడ్డే చెప్పుకొచ్చారు.సచివాలయం ముందు రాజీవ్ విగ్రహం ఏర్పాటుపై తొలి నుంచి రాజకీయ వివాదం నడుస్తోంది. రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేసిన స్థలంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రతిష్టించాలని గత బీఆర్ఎస్ ప్రభుత్వం భావించింది. ఐతే అనివార్య కారణాల వల్ల తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటు జరగలేదు. ఇంతలో తెలంగాణలో బీఆర్ఎస్ సర్కార్ స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరింది. దీంతో సచివాలయం ముందు రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు సీఎం రేవంత్ రెడ్డి. అనుకున్నదే తడవుగా రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం, ఆవిష్కరించడం కూడా జరిగిపోయాయి.తెలంగాణ తల్లి విగ్రహం కోసం కేటాయించిన స్థలంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడంపై బీఆర్ఎస్ తో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గంలోని కొందరు మంత్రుల నుంచి కూడా వ్యతిరేకత వ్యక్తమవుతోందన్న చర్చ జరుగుతోంది. తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటు.. సెంటిమెంట్ తో కూడకున్న వ్యవహారం కావడమే ఇందుకు కారణంగా చెబుతున్నారు. ఇదే అంశాన్ని నెత్తికెత్తుకున్న ప్రతిపక్ష బీఆర్ఎస్.. మరోసారి తెలంగాణ సెంటిమెంట్ ను రాజేసి ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ఎండగట్టే ప్రయత్నం చేస్తోందని, ఇది తమకు ఎక్కడ ఇబ్బందికరంగా మారుతుందోననే ఆందోళన లో కొందరు మంత్రులు ఉన్నట్లు టాక్ నడుస్తోంది.గతంలో కేటాయించిన స్థలంలోనే తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేసి, అదే ఆవరణలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేద్దామని క్యాబినెట్ లోనే కొందరు మంత్రులు సూచించారని సమాచారం. అది కాదంటే తెలుగు తల్లి ఫ్లైఓవర్ కూడలిలో రాజీవ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని మరికొందరు మంత్రులు చెప్పారట. ఐతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం ఆ ప్రతిపాదనలపై ఏమాత్రం సముఖత వ్యక్తం చేయలేదని తెలుస్తోంది. ఖచ్చితంగా సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేస్తామన్న స్థలంలోనే రాజీవ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసేలా మంత్రివర్గంలో తన నిర్ణయాన్ని ప్రకటించారనే టాక్ నడుస్తోంది.ఈ పరిస్థితుల్లో తాము అధికారంలోకి వస్తే రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తొలగించి, తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని పదేపదే కేటీఆర్ చెప్తుండటాన్ని పలువురు మంత్రులు ప్రస్తావిస్తూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారట. భవిష్యత్తులో అదే గనుక జరిగితే రాజీవ్ గాంధీని స్వయంగా తామే అవమానించినట్లు అవుతుందని అమాత్యులు వాపోతున్నారట. ఇలాంటి రాజకీయ వివాదాల కారణంగానే రాజీవ్ విగ్రహ ఆవిష్కరణకు అగ్రనేతలు సోనియా, రాహూల్ గాంధీతో ఏఐసీసీ నేతలు ఎవరూ

రాలేదన్న చర్చ జరుగుతోంది. ఈ వ్యవహారమంతా పార్టీ క్యాడర్ లోను, ప్రజల్లోనూ తప్పుడు సంకేతాలు తీసుకెళ్తోందని నేతలు చెబుతున్నారు.పైగా రాజీవ్ గాంధీ విగ్రహ రూపురేఖలపైనా విమర్శలు మొదలయ్యాయి. సచివాలయం ముందు ఏర్పాటు చేసిన రాజీవ్ విగ్రహం ఆయన పోలికలతో లేదంటూ కొందరు సోషల్ మీడియాలో వాపోతున్నారు. హడావుడిగా రూపొందించడం వల్లే ఇలా జరిగిందంటున్నారు. మొత్తానికి రాజీవ్ గాంధీ విగ్రహ ఏర్పాటు విషయంలో రేవంత్ రెడ్డి మంత్రివర్గంతోపాటు, కాంగ్రెస్ పార్టీలోనూ భిన్నాభిప్రాయులు వ్యక్తమవడం చర్చనీయాంశమవుతోంది. దీనికి ఎలాంటి ముగింపు వస్తుందో చూడాలి.

# 4 నెలల ముందు నుంచే ఎన్నికల కోలాహలం

**స్టాఫ్‌రిపోర్టర్ పెన్‌పవర్ కరీంనగర్, సెప్టెంబర్ 21:** ఉత్తర తెలంగాణలోని కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం వచ్చే ఫిబ్రవరిలో ఖాళీ అవుతుంది. సిట్టింగ్ ఎమ్మెల్సీగా కాంగ్రెస్ పార్టీకి చెందిన జీవన్ రెడ్డి ఉన్నారు. బిఆర్ఎస్ హవా కొనసాగిన సమయంలోనే కాంగ్రెస్ కు చెందిన జీవన్ రెడ్డి ఎమ్మెల్సీగా గెలుపొందడంతో ప్రధాన పార్టీల నుంచి పోటీ చేసేందుకు బోలెడు మంది ఆసక్తి చూపుతున్నారు.నాలుగు ఉమ్మడి జిల్లాలతో ముడిపడి ఉన్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో నిలిచే వారి సంఖ్య ఈసారి సెంచరీ దాటనుంది. పోటీకి ఆసక్తి చూపుతున్న వారు ఓటర్ నమోదు ప్రక్రియతో ప్రచారాన్ని చేపట్టారు. ఎలక్షన్ కమిషన్ అక్టోబర్ 1 నుంచి ఓటర్ల నమోదు ప్రక్రియ ప్రారంభిస్తుండగా ఆశావాహులు ఇప్పటికే ఎన్రోల్మెంట్ ప్రక్రియను చేపట్టి మద్దతు కూడగట్టుకుంటున్నారు.అధికార కాంగ్రెస్ పార్టీ తోపాటు బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థులుగా బరిలోకి దిగి తమ అదృష్టాన్ని పరీక్షించుకునే పనిలో నిమగ్నమయ్యారు. పార్టీ తమకు వేదిక అవుతుందని, టికెట్ రాకపోయినా బరిలో ఉండేందుకు సిద్ధమవుతున్నారు. ముమ్ముందు ఈ పోటీ అన్ని పార్టీల్లో పెరిగి స్వతంత్రుల సంఖ్య పెరిగే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి.రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది. కాంగ్రెస్ కష్టకాలంలో జీవన్ రెడ్డి ఎమ్మెల్సీగా గెలుపొందారు. ప్రస్తుతం ఆయన పోటీకి ఆసక్తి చూపడం లేదు. దీంతో కాంగ్రెస్ నుంచి పోటీ చేసేందుకు ఎక్కువ మంది పోటీ పడుతున్నారు.ప్రస్తుతం కరీంనగర్ కు చెందిన ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి, ఇటీవల ఎంపీ ఎన్నికల్లో పోటీ చేసి ఓటమిపాలైన వెలిచాల రాజేందర్ రావు పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. నరేందర్ రెడ్డి ఇప్పటికే ఉమ్మడి నాలుగు జిల్లాల్లో పర్యటిస్తూ విద్యాసంస్థల ఉద్యోగులతో సమావేశమై ఓటు నమోదు ప్రక్రియ ముమ్మరం చేశారు. టికెట్ రాకపోయినా ఇండిపెండెంట్ గా పోటీ ఉంటానని స్పష్టం చేశారు.ఉత్తర తెలంగాణలో తన విద్యాసంస్థలు, తనకున్న పరిచయాలతో గ్రాడ్యుయేట్ల వివరాలు ఎన్రోల్మెంట్ కోసం సేకరిస్తున్నారు. వెలిచాల రాజేందర్ రావు ఎంపీ ఎన్నికల అనంతరం నియోజకవర్గంలో క్రియాశీలకంగా వ్యవహరిస్తు సిరిసిల్ల చేనేతకు ప్రభుత్వ బ్రాండింగ్, ట్రేడింగ్లో శిక్షణ, గ్రాడ్యేయేట్లకు మేనిఫెస్టోలతో ముందుకెళు _న్నారు. ఎమ్మెల్సీగా పార్టీ అవకాశమిస్తే పోటీ చేస్తానని తెలిపారు. పార్టీ నిర్ణయమే తనకు శిరోధార్యమని, ఎవరికి టికెట్ ఇచ్చినా బలపరుస్తానని స్పష్టం చేస్తున్నారు.రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బీఆర్ఎస్ నుంచి మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, డాక్టర్ బీఎన్ రావు, ట్రస్మా ప్రతినిధి యాదగిరి శేఖర్ రావు పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. మాజీ ఎమ్మెల్సీ ఆర్.సత్యనారాయణ సైతం టికెట్ ఆశిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇటీవల కేసిఆర్ ను రవీందర్ సింగ్ కలిసి అభయం కూడా తీసుకున్నారు.అయితే ఎవరికి వారే గ్రౌండ్ వర్క్ చేసుకుంటున్నారు. గత స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలో పోటీ చేసిన రవీందర్ సింగ్ మేయర్ గా సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ గా అందించిన సేవలు, ప్రైవేట్ టీచర్లు, లెక్చరర్లకు చేసిన సేవల ఆధారంగా మద్దతు కూడగట్టుకుంటున్నారు.ఇక కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పోటీకి ఆసక్తి చూపే వారి సంఖ్య కూడా బాగానే ఉంది. కరీంనగర్, ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ ఎంపీలుగా బిజెపికి చెందిన వారే ఉండడంతో ఎమ్మెల్సీ గా గెలుస్తామనే ధీమాతో ఆ పార్టీ నుంచి టికెట్ రేస్ లో ప్రముఖుల పేర్లు వినిపిస్తున్నాయి.ప్రస్తుతం బిజెపి అధికార ప్రతినిధి రాణిరుద్రమ, బిజెపి కిసాన్ సెల్ జాతీయ ప్రధాన కార్యదర్శి సుగుణాకర్ రావు, జగిత్యాల మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ బోగ శ్రావణ తమ అదృష్టాన్ని పరీక్షించుకునే పనిలో నిమగ్నమయ్యారు. పార్టీలో సీనియర్ నేత అయిన తనకు ఇటీవల అసెంబ్లీ, ఎంపీ ఎన్నికల్లో అవకాశం దక్కలేదని ఈసారి ఎలాగైనా తనకు ఎమ్మెల్సీ అవకాశం ఇవ్వాల్సిందేనని సుగుణాకర్ రావు పట్టుబడుతున్నారు. రాణీ రుద్రమసిరిసిల్ల నుంచి అవకాశం కల్పించిన నేపథ్యంలో ఈసారి తమకు ఇవ్వాల్సిందేని సుగుణాకర్రావు వర్గం వాదిస్తోంది. మరోవైపు రాణీరుద్రమ మాత్రం కేంద్రమంత్రి బండి సంజయ్ ని నమ్ముకుని టికెట్ ప్రయత్నాలు చేస్తున్నారు. ఒక్కో ఎంపీ తరపున ఒకరు టికెట్ కోసం గట్టి ప్రయత్నాలే చేస్తుండడంతో అభ్యర్థి ఎంపిక ఆ పార్టీకి తలనొప్పిగానే మారనుంది.మూడు ప్రధాన పార్టీల నుంచే కాకుండా పార్టీ టికెట్ దక్కకపోయినా స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచేందుకు ఎక్కువ మంది ఆసక్తి చూపుతున్నారు. అయితే ఎమ్మెల్సీ అభ్యర్థిని ఎవరిని ఎంపిక చేయాలి... అధిష్టానం ఎలాంటి వ్యూహాలతో ముందుకు సాగుతుందో ఎవరి అంతుచిక్కడం లేదు. టికెట్ ఆశిస్తున్న అభ్యర్థులంతా ఎవరి ధీమాలో వారు ఉన్నారుఎన్నికల్లో మరో నాలుగు నెలల తరువాత జరగనున్న నేపథ్యంలో ఇప్పుడే నిర్ణయం తీసుకోవడం అవసరమా? అన్న భావనతో పార్టీ ముఖ్యనేతలు ఉన్నట్టుగా తెలుస్తోంది. షెడ్యూల్ వెలువడిన తరువాత అభ్యర్థుల ఎంపిక ప్రక్రియపై దృష్టి సారించే యోచనలో ప్రధాన పార్టీలు ఉన్నట్లు సమాచారం.

## నేను చనిపోలేదు నా పింఛన్ పైసల్ నాకు ఇవ్వండి.సార్

### బ్రతికుండగానే చనిపోయినట్లు నిర్ధారణ చేసి పింఛన్ ఆపిన అధికారులు

### జిల్లా ఆఫీసులు. మండల ఆఫీసులు తిరిగినా కూడా ప్రయోజనం లేదు అంటున్న బాధితుడు

**సూర్యాపేట, పెన్‌పవర్ సెప్టెంబర్ 21:** సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల కేంద్రం రఘునాథపాలెం గ్రామానికి చెందిన షేక్ గఫూర్ కు గత రెండు సంవత్సరాల నుండి పింఛన్ డబ్బులు రావడంలేదు. అధికారుల చుట్టూ ప్రదక్షిణాలు చేసినా లాభం లేకుండాపోయింది. నువ్వు చనిపోయావు నీకు అందుకే పింఛన్ రావడం లేదని తేగేసి చెప్పారు. బతికుండగానే చనిపోయానని ఎలా నిర్ధారణ చేస్తారని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తూ బ్రతికున్న మనిషిని చనిపోయినట్లుగా నిర్ధారణ చేసిన ప్రతి ఒక్క అధికారిపై చర్యలు తీసుకోవాలని. తక్షణమే ఆయనకు వచ్చే పింఛన్ పైసలు ఇప్పటివరకు రావలసిన డబ్బులు మొత్తం ఆయనకు ఇవ్వాలని స్థానికులు డిమాడ్ చేస్తున్నారు.. మండల ఎంపీడీవో శ్రీనివాస్ ను వివరణ కోరగా రఘునాథపాలెం గ్రామానికి చెందిన షేక్ గఫూర్ అనే వ్యక్తి చనిపోయాడని చెప్పి పింఛన్ తొలగించిన విషయం నా దృష్టికి ఇప్పుడే రావడం జరిగింది. ఈ విషయాన్ని విచారణ జరిపి రెండు రోజులలో పరిష్కరించే విధంగా చూస్తానని వివరణ ఇచ్చారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా సమీక్షా సమావేశాలు షురూ



**హైదరాబాద్, పెన్‌పవర్ సెప్టెంబర్ 21:** గాంధీ భవన్ లో కాంగ్రెస్ పార్టీ జిల్లా సమిక్ష సమావేశాలు ప్రారంభం అయ్యాయి. టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన సమావేశం జరుగుతున్నాయి. ఈ భేటీలో ఏఐసీసీ ఇంచార్జ్ ప్రధాన కార్యదర్శి, దీపా దాస్ మున్షి, ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండ సురేఖ, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, డీసీసీ అధ్యక్షులు, నియోజక వర్గ ఇంచార్జ్ లు, టీపీసీసీ ఆఫీస్ బేరర్లు, అనుబంధ సంఘాల బాద్యులు, మాజీ ప్రజా ప్రజా ప్రతినిధులు పాల్గోన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ కు చేదు అనుభవం

**హైదరాబాద్, పెన్‌పవర్ సెప్టెంబర్ 21:** మలక్ పేట్ నియోజకవర్గంలోని పిల్లి గుడిసెలు ఉన్న డబుల్ బెడ్ రూం ఇళ్లను సందర్శించిన మంత్రి పొన్నం ప్రభాకర్ కి చేదు అనుభవం ఎదురయింది. డబల్ బెడ్ రూమ్ ఇళ్లను సందర్శిస్తుండగా గతంలో పిల్లి గుడిసెలో నివాసముండి డబల్ బెడ్ రూమ్ రానివాళ్లు ఒకేసారిగా మంత్రి పొన్నం ప్రభాకర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ను తమకు న్యాయం చెయ్యాలంటూ తాము కూడా లబ్ధిదారులమంటూ అడిగిన పట్టించుకోకుండా వెళ్లాడంటూ ఆగ్రహం వ్యక్తం చేసారు. జీహెచ్ఎంసి కమిషనర్, ఓం డ జఆ ప్రిన్సిపల్ సెక్రటరీతో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ డబల్ బెడ్ రూమ్ లను సందర్శించారు.

# పార్టీ బాట పట్టనున్న మంత్రులు

## పీసీసీ చీఫ్ నిర్ణయం వెనుక పెద్ద ప్లాన్..

**స్టాఫ్‌రిపోర్టర్ పెన్‌పవర్ హైదరాబాద్, సెప్టెంబర్ 21:** ప్రజా ప్రభుత్వంగా చాటుకుంటున్న రేవంత్‌రెడ్డి సర్కార్? ఇప్పుడు పార్టీ బాట పట్టనుంది. ఏపీలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న విధంగా పార్టీ కార్యాలయంలో మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రజా సమస్యలను తెలుసుకోవాలని నిర్ణయించిన పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్?. ముఖ్యమంత్రి, మంత్రులంతా గాంధీభవన్‌కు రావాలని తాజాగా ప్రతిపాదించారు.ప్రభుత్వమంటే సచివాలయం, అసెంబ్లీ.. ముఖ్యమంత్రి, మంత్రులే కాదని ప్రభుత్వంలో పార్టీ కూడా ఓ భాగమని చెప్పాలనుకున్న పీసీసీ చీఫ్.. నెలకొకసారైనా సీఎం రేవంత్‌రెడ్డి గాంధీభవన్‌లో అందుబాటులో ఉండాలని కోరుతున్నారు.. అదేవిధంగా మంత్రులు కూడా వారానికి రెండుసార్లు పార్టీ క్యాడర్ కష్టనష్టాలు తెలుసుకునే విధంగా గాంధీభవన్‌కు రావాలని సూచించారు. పీసీసీ చీఫ్ ప్రతిపాదనకు సీఎం రేవంత్‌రెడ్డి గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో ఇకపై మంత్రులు వారం వారం గాంధీభవన్‌లో ప్రత్యక్షం కావడం తప్పనిసరిగా మారింది.వాస్తవానికి ప్రజా ప్రభుత్వంగా తొలి నుంచి చెబుతున్న రేవంత్‌రెడ్డి సర్కార్.. ప్రమాణస్వీకారం చేసిన వెంటనే ప్రజా భవన్‌లో ప్రజాదర్బార్‌కు శ్రీకారం చుట్టింది. తొలుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు భట్టి విక్రమార్క, సీతక్క వంటి వారు కొద్దిరోజులు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ప్రతి మంగళవారం, శుక్రవారం నిర్వహించే ఈ కార్యక్రమ బాధ్యతలను ఆ తర్వాత ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డికి అప్పగించారు.ఈ కార్యక్రమం ప్రభుత్వ పరంగా నిర్వహిస్తుండగా, మంత్రులను ఇన్‌వాల్వ్ చేస్తూ? వారిని గాంధీభవన్ రప్పించే ప్లాన్ చేశారు పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్. కొద్ది రోజుల క్రితం వరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పీసీసీ చీఫ్‌గా ఉన్నా? ఇలాంటి కార్యక్రమం చేపట్టలేదు. కానీ, పార్టీలో తన మార్క్ చాటుకోవాలనే ప్రయత్నంతో మహేశ్‌కుమార్ గౌడ్ కొత్త స్కీమ్‌కు తెరతీశారా? అన్న చర్చ జరుగుతోంది.పార్టీ కార్యాలయంలో మంత్రులు అందుబాటులో ఉండాలని పీసీసీ చీఫ్ నిర్ణయించడంతో సీఎం కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చారంటున్నారు. ప్రజాభవన్‌లో మంగళ, శుక్రవారాలు జరుగుతుండగా.. గాంధీభవన్‌లో బుధ, శుక్రవారాల్లో మంత్రులు అందుబాటులో ఉండేలా నిర్ణయించినట్లు చెబుతున్నారు. దీంతో మంత్రులకు విడతల వారీగా గాంధీభవన్ డ్యూటీ వేస్తారని చెబుతున్నారు.పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఇలాంటి నిర్ణయం తీసుకోవడం వెనుక పెద్ద ప్లానే ఉందని చెబుతున్నారు. కాంగ్రెస్ పార్టీ పదేళ్లు అధికారంలో కొనసాగాలంటే కార్యకర్తలను ప్రోత్సహించాల్సి వుందన్న ఆలోచనే ఈ కార్యక్రమానికి ప్రేరణగా చెబుతున్నారు. ఇదే సమయంలో పక్క రాష్ట్రంలో ప్రతి రోజూ ప్రజల నుంచి మంత్రులు ఫిర్యాదులు స్వీకరిస్తుండటం కూడా కాంగ్రెస్ అధ్యక్షుడిని ఆకర్షించిందని అంటున్నారు.మరోవైపు రాష్ట్రంలో ఎంఐఎం వంటి చిన్న పార్టీలు సైతం తమ ఎమ్మెల్యేలను పార్టీ కార్యాలయంలో కూర్చోబెట్టి ప్రజా సమస్యలు పరిష్కరిస్తున్నారని? అందువల్లే ఎంఐఎం పార్టీ పాతబస్తీలో పాతుకుపోయిందని ప్రచారం ఉంది. ఇవన్నీ గమనించే రాష్ట్రంలో కాంగ్రెస్ మంత్రులు కూడా పార్టీ కార్యాలయానికి రావాల్సిందిగా పీసీసీ చీఫ్ ప్రతిపాదించారంటున్నారు. ఇక సీఎం కూడా ఓకే చెప్పడంతో వచ్చే వారమే ఈ కార్యక్రమం మొదలయ్యే అవకాశం ఉందంటున్నారు.ఇతర రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలు ఈ విధానాన్ని అనుసరిస్తున్నా? కాంగ్రెస్ వంటి జాతీయ పార్టీ ఈ కార్యక్రమాన్ని ఎలా నిర్వహిస్తుందనేది ఆసక్తికరంగా మారింది. అసలే కాంగ్రెస్‌లో నేతల తాకిడి ఎక్కువ? వారి కోరికలకు అడ్డూ అదుపు ఉండే పరిస్థితి లేదంటున్నారు. ఈ పరిస్థితుల్లో మంత్రులను పార్టీ కార్యాలయానికి రప్పించడం ద్వారా కాంగ్రెస్‌ను ప్రాంతీయ పార్టీలకు దీటుగా తయారు చేయాలనే ప్లాన్ కనిపిస్తున్నా? సీనియర్ నేతల తాకిడి ఎక్కువగా ఉంటే కాంగ్రెస్ పార్టీకి ఈ కార్యక్రమం సవాల్‌గానే చెబుతున్నారు. మరి ఈ సవాల్‌ను ఆ పార్టీ యంత్రాంగం ఎలా అధిగమిస్తుందనేది చూడాల్సివుంటుంది. మొత్తానికి నయా పీసీసీ చీఫ్ స్ట్రాటజీ ఏ మేరకు వర్కౌట్ అవుతుందో చూడాలి.

# అమృత్ టెండర్లలో ముఖ్యమంత్రి కుటుంబీకుల భారీ అవినీతి

## అమృత్ టెండర్లలో జరిగిన అక్రమాలను నిగ్గు తేల్చాలి : కేటీఆర్



**హైదరాబాద్, పెన్‌పవర్ సెప్టెంబర్ 21:** అమృత్ టెండర్లలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబీకుల అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపిస్తూ భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సాక్షాలను బయటపెట్టారు. అమృత్ టెండర్లలో జరిగిన అక్రమాలను నిగ్గు తేల్చాలంటూ నిన్ననే కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రులకు కేటీరా? లేఖ రాసారు. శనివారం నాడు కేటీఆర్ మాట్లాడుతూ అమృత్ టెండర్లలో ముఖ్యమంత్రి బావమరిది కంపెనీ ఎలాంటి అర్హతలు లేకున్నా దొడ్డిదారిన దక్కించుకున్న 1137 కోట్ల రూపాయల పనుల తాలూకు పత్రాలను బయటపెట్టారు. ఇండియన్ హ్యూమ్ పైప్ కంపెనీని రంగంలోకి దించి టెండర్లలో తాగునీటి సరఫరా ప్రాజెక్టు పనులను రేవంత్ రెడ్డి కుటుంబం దక్కించుకుందని ఆరోపించారు. ఆ తర్వాత ఇదే కంపెనీతో తన సొంత బావమరిది సూదిని సృజన్ రెడ్డికి చెందిన శోధ కన్స్ట్రక్షన్ కంపెనీతో ఇండియన్ హ్యూమ్ పైప్ కంపెనీ జాయింట్ వెంచర్ ఏర్పాటు చేసుకుంది. ఇదే కంపెనీకి రాష్ట్ర ప్రభుత్వం అడ్డగోలుగా వేలకోట్ల రూపాయల కాంట్రాక్టులు అప్పజెప్తుందని ఆరోపించారు. వాటి తాలూకు సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచకుండా చీకటి వ్యవహారాన్ని నడుపుతుందని రేవంత్ రెడ్డి పై ఆరోపణ చేసారు. అమృత్ పథకంలో ఇప్పటిదాకా జరిగిన టెండర్ల పైన పూర్తిస్థాయి విచారణ జరిపి, టెండర్లు దక్కించుకున్న ప్రతి కంపెనీ వివరాలను బయటపెట్టాలని కేంద్ర ప్రభుత్వానికి కేటీఆర్ విజ్ఞప్తి చేసారు. తొమ్మిది నెలలుగా రాష్ట్ర లోని అవినీతి పూరిత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో జరిగిన ప్రతి టెండర్ పైన విచారణ జరిపి సమిక్ష చేసి అక్రమాలు జరిగిన ప్రతి టెండర్ ని రద్దు చేయాలని డిమాండ్ చేసారు. రాష్ట్రంలో జరుగుతున్న ప్రతి టెండర్ల సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు కేటీఆర్.